నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
1
శనివారం 22 జులై 2023

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ సైదులు అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ లను ఆయన సందర్శించి విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో మంచినీళ్ళ, బాత్రూమ్స్ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని, పెండింగ్‌లో ఉన్న యూనిఫామ్, నోటుబుక్కులను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూకపంగు కాశయ్య, టీఎస్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రూపావత్ రమేష్‌నాయక్, నవీన్, సంపత్, సందీప్, రఘు, హరి, బాలు నాయక్, రాజేష్ నాయక్, నవీన్ నాయక్, చందు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

23న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ నెల 23న మిర్యాలగూడ మండల పరిధి సుబ్బారెడ్డి గూడెం గ్రామంలో చేపట్టిన అంబేద్కర్, జగ్జీవన్ రామ్‌ల విగ్రహ ఆవిష్కరణ జయప్రదం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు మంద శివ, కిరణ్ కోరారు. శుక్రవారం కరపత్రాలను వారు విడుదల చేసి మాట్లాడారు. వెనుకబడినకులాల అభ్యున్నతికి మార్గదర్శనం చేసిన మహానీయుల విగ్రహాలని మందకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరింప చేస్తున్నట్లు తెలిపారు. దళితులు, విద్యావంతులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మచ్చ సుమన్, నగేష్, కందుకూరి పాపులు, కోటయ్య, చంద్రయ్య, గురువయ్య, నాగయ్య, లక్ష్మణ్, నాగరాజు, హుస్సేన్, సైదులు, పోలేరవి భిక్షం తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గానికి 3వేల ఇండ్లు సరిపోయేనా..

- సొంతింటి నిర్మాణం కోసం పేదలప్రజల ఎదురుచూపులు
- ఇంటి నిర్మాణం రూ.3లక్షలతో పూర్తయ్యేనా..?

పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన గృహలక్ష్మిపథకంతో నియోజకవర్గానికి మూడువేల ఇండ్లు సరిపోయేపరిస్థితి లేదు. పేదల ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం రూ.3లక్షలు ఇస్తామని ఆర్భాట ప్రకటన తప్ప ఆచరణలో అమలు జరిగే పరిస్థితి ఉందో లేదో తెలియక నిరుపేదలు నిరాశతో ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది.

నవతెలంగాణ-చివ్వెంల

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణం కోసం గృహలక్ష్మి పథకం ద్వారా పేదల ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షలిస్తానని ప్రకటించింది.ఈ పథకానికి ఫుడ్ సెక్యూరిటీ కార్డు (రేషన్ కార్డు)ఉన్న ప్రతి ఒక్కరూఅర్హులే అని ప్రకటించింది.ఒక్కో నియోజకవర్గానికి 3000 ఇండ్ల చొప్పున ఇస్తామని స్పష్టం చేశారు. పేదల ఇంటి నిర్మాణానికి మూడు విడతల్లో ఆర్థిక సహాయాన్ని అందిస్తామని చెప్పారు.బేస్‌మెంట్,రూఫ్ లెవెల్,ఇండ్లు పూర్తయిన తర్వాత చివరి సహాయం అందిస్తామని చెప్పారు.

నియోజకవర్గానికి 3000 ఎలా సరిపోయేదెలా...

నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లను గృహలక్ష్మి పథకం కింద ఇస్తామని ప్రకటించింది. అయితే ప్రతి మండలంలోనూ కనీసం 3,000 ఇండ్లు అవసరం ఉంటుంది. ఎందుకంటే పదేండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయినా నాటినుండి నేటి వరకు ఏ ఒక్కరికి ఇండ్లు కట్టించి ఇవ్వలేదు. ఇలా చూసుకుంటే సూర్యాపేట నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాలు, సూర్యాపేటటౌన్‌కు కలిపి సుమారు 20వేల పైచిలుకు అవసరం ఉంటాయి. నియోజకవర్గానికి మూడు వేల ఇల్లు అంటే ప్రతి గ్రామానికి రెండు లేక మూడు ఇండ్ల కంటే ఎక్కువ వచ్చే పరిస్థితి లేదని . ప్రభుత్వం ఇచ్చే ఇండ్లు ఏ మూలకు సరిపోవు దీంతో పేదలకు సొంత ఇంటి కల అందని ద్రాక్షలా మిగలనుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

పేదల ఇంటి నిర్మాణం రూ.3లక్షలతో పూర్తయ్యేన?

గృహలక్ష్మి పథకం కింద నిర్మించే ఇంటి నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు ఇస్తామని అవి మూడు దశల్లో ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత పరిస్థితులలో పెరిగిన గృహ నిర్మాణ వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో ప్రభుత్వం అందించే సహాయం సరిపోక పోను గృహ నిర్మాణ లబ్దిదారులపై అధికభారం పడే పరిస్థితి ఉంది.మార్కెట్‌లో బిల్డింగ్ నిర్మాణ వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి.ఈ నేపథ్యంలో పేదల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారై అప్పులపాలయ్యే పరిస్థితి ఉందని పేదర ప్రజలు పేర్కొంటున్నారు.

గృహలక్ష్మీ పథకం విధివిధానాలు సవరించాలి
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి-మట్టిపల్లి సైదులు



రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి నిర్మాణం కోసం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం విధివిధానాలను సవరించాలి. ప్రభుత్వం ఇచ్చే మూడు లక్షల రూపాయలతో పేదల ఇండ్ల నిర్మాణం పూర్తి కాదు.పెరిగిన కూలీల ఖర్చులు, సిమెంటు, కంకర ,ఇసుక, స్టీల్, బిల్డింగ్ నిర్మాణ వస్తువుల ధరలు బాగా పెరిగినందున ప్రభుత్వం నిర్మాణవ్యయాన్ని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచాలి.నియోజకవర్గానికి 3000 ఇస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది.కానీ అవి ఏ మూలకు సరిపోవు.నియోజకవర్గానికి కనీసం 20 వేల ఇండ్లు ఇవ్వాల్సి ఉంది.లేకుంటే ప్రజాగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదు.



గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

- సమ్మెను విరమింప చేయాలి
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు జూలకంటి వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని, వెంటనే సమ్మెను విరివింపజేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాదులో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్‌తో కలిసి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలో సుమారు 50 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారు. వీరంతా ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన వారిని తమ ప్రాణాలను ఆరోగ్యంగా లెక్కచేయకుండా గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని చెప్పారు. గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని తెలిపారు. పీఆర్‌సీలో నిర్ణయించిన మినిమం బేసిక్‌ను రూ.19500 వేతనంగా చెల్లించాలని, స్వీపర్లకు 15,600 పెంచాలన్నారు. ఆపరేటర్లు ఎలక్ట్రీషన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు 19500 వేతనాలు ఇవ్వాలని చెప్పారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని తెలిపారు. జీపీ కార్మికుల డిమాండ్లను, తదితర సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. కొత్తగా నియమించిన కార్మికుల వేతనాలు పెంచి అవసర ప్రాతిపదికన కొత్తగా నియమించే వారిని గ్రామపంచాయతీ తీర్మానం డీపీఓ అనుమతి తర్వాత నియామకాలు జరపాలన్నారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేసి వారంతపు, పండుగ, జాతీయ సెలవు దినాలలో అమలు చేయాలన్నారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించారని నేడు శనివారం తన చాంబర్‌లో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని హామినిచ్చారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

- రాకపోకలకు అంతరాయం



నవతెలంగాణ -వలిగొండరూరల్

నాలుగురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వలిగొండ మండలంలోని చెరువులు నిండుకుండలా కళకళలాడుతున్నాయి. సంగెం సమీపంలో గల బీమలింగం మూసీ వంతెన పై నుండి ఉధృతంగా ప్రవహిస్తూ ప్రయాణికుల రాకపోకలు అంతరాయం ఏర్పడింది. వరద ఉధృతి అంతకంత పెరుగుతుంది. వరద ఉధృతి దృష్ట్యా స్థానిక పోలీసులు ఇరువైపుల బారికేడ్లు ఏర్పాటుచేసి ప్రయాణికులను దారి మళ్లిస్తున్నారు.



పొంగిపొర్లుతున్న ఇదుల వాగు రత్నాల వాగు
కంప చెట్లు వేసి దారి మూసివేత

ఆలేరుటౌన్ : గత ఆదివారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాల కారణంగా ఈదుల వాగు, రత్నాల వాగు పొంగిపొర్లుతున్నాయి.ఆలేరు పట్టణంలోని 1 ,8,9,10,11,12 వార్డులకు, కొలనుపాక రోడ్డుకు వెళ్లేవారు ,పాల కేంద్రం దగ్గర నుండి రైల్వే బ్రిడ్జి కింద నుండి వెళ్లే వారు ,ఈ మార్గంలో అధికంగా నీరు ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుండడంతో పురపాలక శాఖ అధికారుల ఆదేశానుసారం , సిబ్బంది కంప చెట్లు వేసి దారి మూసివేశారు . ఈ మార్గం గుండా వాహనదారులు పాదచారులు వెలవద్దని పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు అధికారులు సూచించారు.

లైంగిక దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి

ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి

- ఐద్వా, కేవీపీస్, డీవైఎఫ్ఐ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మణిపూర్‌లోని కాంగ్‌పోక్సీ జిల్లాలో కుకీ తెగకు చెందిన ఇద్దరు ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగిక దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతీ తెలిపారు. శుక్రవారం ఐద్వా, కేవీపీఎస్, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సుభాష్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై సాగుతున్న అఘాయిత్యాలు వెలుగులో కొచ్చాయని ఈ ఘటనలో మహిళలపై సామూహిక లైంగిక దాడికి పాల్పడి ఆ మహిళల కుటుంబ సభ్యులను హత్యలు చేసినట్లుగా కూడా వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ దుర్మార్గమైన ఘటనపై తీవ్ర నిరసన, ఆగ్రహం వెల్లువెత్తకుండా ఆ గుంపులో ఒకరిని, సాయంత్రానికి మరో ముగ్గురిని అరెస్టు చేశారని పేర్కొన్నారు. ఇప్పటిదాకా నోరెత్తని ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి తాము తీవ్రంగా బాధపడుతున్నా మంటూ మొసలి కన్నీళ్ళు కారుస్తున్నారనీ విమర్శించారు. నేరస్తులను కఠినంగా శిక్షిస్తామని ప్రకటనలు గుప్పిస్తున్నారని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సిగ్గు లేకుండా ఇలాగే ఉంటే ఈ ఘటనను సుమోటోగా తీసుకుంటామని సుప్రీంకోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించిందని దీంతో దేశంలో పరిస్థితి ఎంత దిగజారిందో అర్థమవుతుందన్నారు. ఆదివాసీ మహిళగా ఉన్న రాష్ట్రపతి మాత్రం ఏమి స్పందించలేదని ఆవేదనా వ్యక్తం చేశారు. కాంగ్‌పోక్సీలో మహిళలపై అమానుష కాండకు కారకులైన నేరస్తులందరినీ తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీందర్, తక్కెళ్ళపల్లి శ్యామ్, ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, అధ్యక్షురాలు తుమ్మల పద్మ, మంజుల, ప్రజాసంఘాల నాయకులు బండ శ్రీశైలం, పుచ్చకాయల నర్సిరెడ్డి, కొండ వెంకన్న, సైదులు, నలపరాజు, కిరణ్, మంజుల, పుష్ప లత,మమత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని చిల్లేపల్లి రైతు వేదికలో జరిగిన రైతుసదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఉచిత విద్యుత్‌కు ఉరి వేసేందుకు గాంధీభవన్ కేంద్రంగా కుట్ర జరుగుతుందని, ,కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు సాగునీరు, నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో రైతులు మంచి పంటలు పండిస్తున్నారని స్పష్టం చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలంటున్న కాంగ్రెస్,బీజేపీలను బొందపెట్టాలని కోరారు. రైతులకు మూడు గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెస్ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ రైతురాజ్యాన్ని కొనసాగిద్దామన్నారు.నిన్నటిదాకా ధరణి వద్దు.. రైతుబంధు వద్దు అంటూ ఇప్పటికే రైతు వ్యతిరేక విధానాలు ప్రకటిస్తున్న కాంగ్రెస్ ఇప్పుడు ఏకంగా ఉచితవిద్యుత్‌ను రద్దు చేయాలన్న తన ఆలోచనలు బయటపెట్టిందన్నారు. వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగించాలని, మూడు గంటలు వద్దు. మూడు పంటలు కావాలని బీఆర్ఎస్ నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రైతుల హర్షధ్వానాల మధ్య ఆమోదించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగెండ్ల శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతుసమన్వయ సమితి మండలఅధ్యక్షుడు కొనతం సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ లకుమల్ల జ్యోతి, జెడ్పీటీసీ రాపోలునర్సయ్య, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డి, వైస్ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, చిల్లేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ అనంత శ్రీనివాస్‌గౌడ్, పెంచికలదిన్న పీఏసీఎస్ చైర్మెన్ శాఖమూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

శ్రీనివాస్‌రెడ్డి, అప్పారెడ్డి సేవలు మరువలేనివి



- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి


నవతెలంగాణ-మిర్యాలగూడ

శ్రీనివాస్‌రెడ్డి, అప్పారెడ్డి సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మిర్యాలగూడలోని టీచర్స్ భవన్‌లో యూటీఎఫ్ పూర్వ నాయకులు రిటైర్డ్ మండల విద్యాధికారులు జిన్నా శ్రీనివాసరెడ్డి, చల్లా అప్పారెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమకున్న అనుబంధాన్ని తెలియజేస్తూ వారిని స్మరించుకున్నారు. తెలంగాణా ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జగదీష్ చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బక్కా శ్రీనివాసచారి, జిల్లా కార్యదర్శులు మోర్తాల శ్రీనివాస్‌రెడ్డి, అడావత్ చినవెంకన్న, మండల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లను, ప్రభుత్వ విద్యను పరిరక్షించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు తమ పిల్లలను చదివించుకొవడానికి ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టళ్లను, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులను కేటాయించకుండా ప్రయివేటు విద్యావ్యవస్థను ప్రోత్సహించడం వలన పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నరని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూలై 20 నుండి 26 వరకు ప్రభుత్వ విద్య పరిరక్షణకై చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర శుక్రవారం చిట్యాల మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను కల్పించడానికి తగిన బడ్జెట్‌ను కేటాయించి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, నకిరేకల్ డివిజన్ కార్యదర్శి అమనగంటి గోపి, సైకిల్ యాత్ర బృందం, ఎస్ఎఫ్ఐ చిట్యాల మండల అధ్యక్షుడు జిట్ట దినేష్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు పంది నరేష్, మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, డివైఎఫ్ఐ మండల నాయకులు గోలి సాయికిరణ్, కూరాకుల బాలు పాల్గొన్నారు. ఈ సైకిల్ యాత్ర బృందానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారాబోయిన శ్రీనివాస్ గ్రామపంచాయతీ కార్మికులతో స్వాగతం పలికారు.

విద్యుద్ఘాతంతో కౌలు రైతు మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యుద్ఘాతంతో కౌలు రైతు మృతిచెందిన సంఘటన శుక్రవారం మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో వ్యవసాయ బోర్ మోటార్ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంజజజ మండలపరిధిలోని మందోళ్లగూడెం గ్రామానికి చెందిన యాట ముత్యాలు(58) లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన రైతు కందాల సుబ్బారెడ్డి పొలాన్ని కౌలుకు తీసుకొని ముత్యాలు సాగుచేస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 8.30 గంటల సమయంలో బోర్ మోటార్ వద్ద ఉన్న గడ్డిని కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్తు వైర్లు తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. గమనించిన సమీప రైతులు స్థానికులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చౌటుప్పల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ముత్యాలు అంత్యక్రియల్లో పాల్గొన్న సీపీఐ(ఎం) నాయకులు

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు యాట ముత్యాలు అంత్యక్రియలు శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, మండలకార్యదర్శి గంగదేవి సైదులు, ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, కొండె శ్రీశైలం, చప్పిడి లక్ష్మారెడ్డి, పిట్టల లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఎంజీ యూనివర్సిటీ నేటి పరీక్షలు వాయిదా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని పీజీ, ఎంబీఏ, ఎంసీఏ బీటెక్, ఐఎంబీఏ, బిపీసీ, లా, ఎంఈడీ కోర్సులకు శనివారం 22 జూలై జరగాల్సిన పరీక్షను వాయిదా వేస్తున్నట్టు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిరియాల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం 24 జూలై 2023న జరగాల్సిన పీజీ పరీక్ష యధాతధంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 22, 24 జూలై 2023న జరగాల్సిన డిగ్రీ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. 26వ తారీఖున జరగాల్సిన పరీక్ష యధాతధంగా జరగనున్నట్లు, వాయిదా వేసిన పరీక్షల తేదీలను త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు.

మూసీ ప్రాజెక్టు నాలుగు గేట్ల ద్వారా నీటి విడుదల

కేతెపల్లి : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో పెద్ద ప్రాజెక్టు అయిన మూసి రిజర్వాయర్ గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద పోటెత్తడంతో శుక్రవారం పూర్తిస్థాయిలో నిండింది. దీంతో ప్రాజెక్ట్ నాలుగు క్రస్ట్ గేట్ల ఎత్తి అధికారులు దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా ప్రస్తుతం 642.10 అడుగుల వద్దకు నీరు చేరింది. ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.72 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులోకి వరద ఓటు ఎత్తడంతో నీటిని విడుదల చేస్తున్నామని నీటి పారుదల శాఖ అధికారులు చెప్పారు. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని ప్రాజెక్టు ఇంజనీరు ఉదయ్ కుమార్ తెలిపారు. మూసి ఉద్ధృతంగా ప్రవహిస్తున్నందున దిగువ మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెప్పారు.

మురికి కూపంగా పాల్తీ తండా

●పాల్తీ తండాలో ముందుకు సాగని అభివృద్ధి పనులు ●వర్షాలకు వీధులన్ని బురద మయం ●మురుగు కాలువలు లేక ఇండ్లముందే మురుగు నీళ్లు ●పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

నవతెలంగాణ-పెద్దవూర

అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధులు అలసత్వం కారణంగా మండలంలోని పాల్తీ తండా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. తాండలో 25 ఏప్రిల్ 22 న సీసీ రోడ్ల నిర్మాణం కోసం ఎస్‌డీఎఫ్ నిధులతో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం కోసం స్థానిక శాసనసభ్యులు శంకుస్థాపన శిలాఫలకం నిర్మాణం చేశారు. దాదాపు సంవత్సరం క్రితం ప్రారంభించిన పనులు శంకుస్థాపనలకే పరిమితమై నిర్మాణం చేపట్టక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాల్తీ తండా పంచాయతీలో 08 వార్డులకుగాను దాదాపు 2,600 ల జనాభా కలిగిన గ్రామంలో పలు సమస్యలు ఎక్కడికి అక్కడ పేరుకుపోయాయి.

డ్రెయినేజీలు లేక ఇబ్బందులు

తండాలో డ్రెయినేజీలు లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైయినేజీ నిర్మాణ పనులు జరపకపోవడంతో వర్షాకాలంలో కురిసిన వర్షానికి వీధులు వర్షపు నీటితో జలమయమవుతున్నాయని, నడవడానికి వీలులేని విదంగా వీధులు వున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పగిలిన భగీరథ పైపులు

తరచూ పాల్తీ తండాలో మిషన్ భగీరథ పైపులు పగిలిపోతుండడంతో తాగునీరు కలుషితం అవుతున్నాయి. అంతే కాకా ఇటు వర్షాలకు, మెయిన్ బజారు అంత బురద మయంగా మారింది.

ఇండ్లలోకి నీళ్లు రాక తాగు నీటికి ఇబందులు పడుతున్నారు. పైపులైన్లు బాగుచేయాలని సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఎవరు పట్టించుకోవడంలేదని తండా వాసులు ఆరోపిస్తున్నారు.

అభివృద్ధి పనులు శంఖుస్థాపనలకే

లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినా పనులు శిలాఫలకాలకే పరిమితమయ్యాయే తప్ప అభివృద్ధి పనులు జరగడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టి మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని, అదేవిధంగా సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ఇండ్ల ముందు బురదనీళ్లు లేకుండా గ్రామాన్ని అభివృద్ధి బాటలో న డిపించాలని ప్రజలు అధికారులను, ప్ర జాప్రతినిధులను కో రుతున్నారు.

నిరాశే మిగిలింది



పాల్తీ దన్ సింగ్

తండాలో 20 లక్షలతో సీసీ రోడ్లు వేస్తామని శంఖుస్థాపన చేశారు. కానీ 11 నెలలు గడిచినా పనులు ప్రారంభం కాలేదు. వర్షానికి మోకాళ్ళ లోతు నీళ్ల ఇండ్ల ముందు నిలబడుతున్నాయి.

మురుగు కాలువలు నిర్మాణం చేపట్టాలి



పాల్తీ తులసి

తండాలో మురుగు కాలువలు లేక ఇండ్ల ముందు నీళ్లు చేరి దుర్వాసన వస్తుంది. వర్షాకాలమైతే ఎక్కడ చూసినా వీధుల్లో నీళ్లే కనిపిస్తాయి. సీసీ రోడ్లతో పాటు డ్రెయినేజీలు కూడా ఏర్పాటు చేయాలి. దాంతో పాటు మిషన్ భగీరథ పైపు లైన్లు మరమ్మతులు చేపట్టాలి.



లైంగిక దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

●మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి

●ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి

●ఐద్వా, కేవీపీఎస్, డీవైఎఫ్ఐ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం



నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మణిపూర్‌లోని కాంగ్‌పోక్పీ జిల్లాలో కుకీ తెగకు చెందిన ఇద్దరు ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగిక దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతీ తెలిపారు. శుక్రవారం ఐద్వా, కేవీపీఎస్, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సుభాష్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై సాగుతున్న అఘాయిత్యాలు వెలుగులో కొచ్చాయని ఈ ఘటనలో మహిళలపై సామూహిక లైంగిక దాడికి పాల్పడి ఆ మహిళల కుటుంబ సభ్యులను హత్యలు చేసినట్లుగా కూడా వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ దుర్మార్గమైన ఘటనపై తీవ్ర నిరసన, ఆగ్రహం వెల్లువెత్తకుండా ఆ గుంపులో ఒకరిని, సాయంత్రానికి మరో ముగ్గురిని అరెస్టు చేశారని పేర్కొన్నారు. ఇప్పటిదాకా నోరెత్తని ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి తాము తీవ్రంగా బాధపడుతున్నామంటూ మొసలి కన్నీళ్ళు కారుస్తున్నారనీ విమర్శించారు. ఆదివాసీ మహిళగా ఉన్న రాష్ట్రపతి మాత్రం ఏమి స్పందించలేదని ఆవేదనా వ్యక్తం చేశారు. కాంగ్‌పోక్పీలో మహిళలపై అమానుష కాండకు కారకులైన నేరస్తులందరినీ తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీందర్, తక్కెళ్ళపల్లి శ్యామ్, ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, అధ్యక్షురాలు తుమ్మల పద్మ, మంజుల, ప్రజాసంఘాల నాయకులు బండ శ్రీశైలం, పుచ్చకాయల నర్సిరెడ్డి, కొండ వెంకన్న, సైదులు, నలపరాజు, కిరణ్, మంజుల, పుష్ప లత,మమత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

మిర్యాలగూడ : మణిపూర్ రాష్ట్రంలో కుకి తెగకు చెందిన గిరిజన మహిళలను వివస్త్రలను చేసి ఊరేగింపు చేసి రెండు నెలలకు పైగా గడిచిన పాలక పక్షం పట్టించుకోలేదని అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్త్ రఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని బంజారా, గిరిజన, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బంజారా, గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మిర్యాలగూడలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీఎఫ్ ప్రభాకర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథ నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి నాయక్ మాట్లాడారు. కాంగ్‌పోక్పీలో మహిళలపై అమానుష కాండకు కారకులైన నేరస్తులందరినీ తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ ఆర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లంబాడీ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ సైదానాయక్, లంబాడి, హక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షులు సిద్దునాయక్, సామాజికవేత్త జ్వాలా వెంకటేశ్వర్లు, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగొండి మురళియాదవ్, డీటీఫ్ నాయకులు గణేష్, గోపి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, నారాయణరెడ్డి, రామయ్య, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షురాలు పున్నమ్మ జిల్లా అధ్యక్షురాలు స్వర్ణలత, జిల్లా ఉపాధ్యక్షులు జోసెఫ్, భారత్ బచావో నాయకురాలు కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో...

మణిపూర్‌లో జరిగిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతి చేసిందని సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి అన్నారు. ఘటనకు సంబంధించిన నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మౌనంగా ఉండడం వల్లనే మణిపూర్లో ఈ సంఘటన చోటుచేసుకుందని ఆయన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మణిపూర్లో శాంతిని నెలకొల్పాలని కోరారు.



మిర్యాలగూడ

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

భారతదేశం సిగ్గుపడేలా మణిపూర్‌లో జరిగిన సంఘటనను నిరసిస్తూ అక్కడి ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని డీవైఎఫ్ఐ, కేవీపీఎస్, ఐద్వా, టీజీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు రవినాయక్, పరుశురాంలు, వరలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కోడిరెక్క మల్లయ్య, గోవర్ధన, ఊర్మిళ, నాగేశ్వరావు, ఆశీర్వాదం, పాపారావు, శివ, ఆచాలు, మున్నిబేగం తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై ప్రధానమంత్రి మౌనం విడాలి

నిందితులను కఠినంగా శిక్షించాలి..

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, శంకర్



మునుగోడు

మునుగోడు : మణిపూర్ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనం వీడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ పేర్కొన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే సంఘర్షణ సైకిల్ యాత్ర శుక్రవారం మునుగోడుకు చేరుకొని సంక్షేమ హాస్టల్స్ కస్తూర్బా గాంధీ పాఠశాలలు సందర్శించి మణిపూర్ ఘటనపై నల్ల బ్యాడ్జిలను కళ్ళకు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాత్ర బృంద నాయకులు లక్ష్మణ్ సైదా రమేష్ గోపీనాథ్ రవీందర్ జగన్ సాయి వీరన్న సంపత్ తరుణ్ స్వామి డివైఎఫ్ఐ జిల్లా నాయకులు భరత్ రాహుల్ చందు సాయి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి హత్య చేసిన దుండగులను ఎన్కౌంటర్ చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం డిమాండ్ చేశారు.

ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

●జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నిర్వహణకు నియమించిన రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు ఎన్నికల నిబంధనలు, నిర్వహించ వలసిన పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు ఖుష్బు గుప్తా, జే.శ్రీనివాస్, అదనపు ఎస్పీ ప్రసాదరావుతో కలిసి ఎన్నికల నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంబంధమైన వివిధ కార్యక్రమాల నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులు వచ్చే సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, విధివిధానాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లాలో ఎన్నికల పనుల నిర్వహణ నిమిత్తం ఆయా పనులకు నోడల్ అధికారులను నియామకం చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో మ్యాన్ పవర్ మేనేజ్ మెంట్, శిక్షణ నిర్వహణ, మెటీరియల్ మేనేజ్ మెంట్, రవాణా నిర్వహణ, కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, ఐటీ, స్వీప్, శాంతి భద్రతలు, ఈవియంల నిర్వహణ, ఎంసీసీ, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్, మీడియా, కమ్యునికేషన్ ప్లాన్, ఎలక్టోరల్ రోల్స్, ఫిర్యాదుల నిర్వహణ, ఓటర్ హెల్ప్ లైన్, అబ్జర్ వర్స్, పిడబ్ల్యూడి ఓటర్స్, పోలింగ్ సిబ్బంది సంక్షేమం, అగ్ని ప్రమాద నివారణ, స్ట్రాంగ్ రూం, పోలింగ్ కేంద్రాల్లో వసతులు, మెడికల్ తదితర పనులకు వివిధ అధికారులను నోడల్ అధికారులుగా, వీరికి సహాయంగా అధికారులను నియమించినట్లు తెలిపారు. నియోజక వర్గ స్థాయిలో ఆయా విభాగాలకు నోడల్ అధికారులను నియమించినట్లు చెప్పారు. జిల్లా నోడల్ అధికారులు, రాష్ట్ర స్థాయిలో సంబంధిత నోడల్ అధికారులు, నియోజక వర్గ నోడల్ అధికారులతో సమన్వయంతో పని చేయాలన్నారు. ఆయా నోడల్ అధికారులు తమ ఎన్నికల పనులకు సంబంధించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, సూచనలు ప్రకారం పూర్తి అవగాహనతో ఎన్నికల నిర్వహణలో పని చేయ వలసి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో స్వీప్ నోడల్ అధికారి ఎన్నికల ఓటర్ నమోదు, ఈవియం ప్రదర్శన, అవగాహన,ఎన్నికల నిర్వహణ ముగిసే వరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జిల్లా నోడల్ అధికారులు, నియోజక వర్గ నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి చేయవలసిన పనుల పై ఒక అవగాహనకు రావాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

పెన్షనర్ల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

●అధునికరణ కోసం మరో 15 లక్షల కేటాయింపు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి 10 లక్షల రూపాయలును వెచ్చించి నవీకరించిన ప్రభుత్వ ఉద్యోగ పెన్షనర్ల మొదటి అంతస్తు భవనాన్ని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎంతోమంది బలిదానాలు చేసినా సంకుచిత రాజకీయాలతో తెలంగాణను అడ్డుకున్నారని పేర్కొన్నారు. నల్లగొండలో మార్పు కోసం శాసనసభ్యునిగా తనను గెలిపించిన అనంతరం కేసీఆర్ దత్తత తీసుకున్న నల్లగొండను 1200 కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేసి సుందర నందన వనంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇప్పటికి కేవలం 25 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాని మరో 75 శాతం పనులకు నిధులు కేటాయించబడి పనులు పురోగతిలో ఉన్నాయనిపేర్కొన్నారు. మరో రెండు సంవత్సరాల తర్వాత అవి పూర్తి అయ్యి నల్లగొండ రూపురేఖలే మారతావని తెలిపారు. భవన నవీకరణ కోసం మరో 15 లక్షల రూపాయలు తమ నిధుల నుండి మంజూరు చేస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బ గోని రమేష్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వెంకటరెడ్డి, శంకర్‌రెడ్డి, లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్‌గా పూర్ణచందర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్‌గా మైస పూర్ణచందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కోస్గిలో విధులు నిర్వర్తించి నెలన్నర రోజులుగా వెయిటింగ్ లిస్టులో గ్రేడ్ 2 కమిషనర్‌గా ఉన్న పూర్ణచందర్‌ను గ్రేడ్ వన్ మున్సిపాలిటీ అయిన మిర్యాలగూడకు బదిలీ చేశారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ రవీంద్ర సాగర్‌ను రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంకు బదిలీ చేశారు. నూతనంగా బదిలీపై వచ్చిన పూర్ణచందర్‌కు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డులో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీకి ఆదాయం పెంచే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో పట్టణాన్ని ఆదర్శవంతగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

కొప్పు సత్తయ్యకు జెడ్పీ చైర్మెన్ నివాళులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన కొప్పు సత్తయ్య శుక్రవారం మరణించారు. ఆయన మృతదేహానికి జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ బండ నరెందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈద మాదవి నర్సింహా, ఎంపీటీసీ కనుకు అంజయ్య, మాజీ ఎంపీటీసీ సత్తయ్య, ఉప సర్పంచ్ శ్రీపతి సైదులు, మండల ప్రచార కార్యదర్శి భాషపాక రవికుమార్, వార్డ్ మెంబర్లు, నాయకులు వరికుప్పల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులపై వేధింపులు ఆపాలి

●గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

●జేపీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక వినోద్‌కుమార్



తిప్పర్తిలో..

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికుల పట్ల తిప్పర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి వేధింపుల ఆపాలని, కార్మికుల పట్ల అతని వైఖరి మార్చుకోవాలని గ్రామపంచాయతీ వర్కర్స్ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల కార్యదర్శులు వేధింపుల అరికట్టాలని సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల తిప్పర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి వైఖరికి నిరసిస్తూ తిప్పర్తి మార్కెట్ యార్డ్ నుండి తిప్పర్తి గ్రామపంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ ముందు నల్లగొండ నియోజకవర్గం గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ సమ్మెను విచ్ఛిన్నం చేయాలని తిప్పర్తి గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న వారిపై ఒత్తిడి తెచ్చి పెండింగ్‌లో వేతనాలు ఇవ్వమని చెప్పి సమ్మె చేస్తే జీతం నుంచి కట్ చేసి టెంపర్ వరి కూలీలకు ఇస్తామని బెదిరించి వారితో పని చేయించడం సరికాదన్నారు.



నాంపల్లిలో..

కార్మికుల పట్ల కార్యదర్శి వైఖరి మార్చుకోకుంటే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి వెంటనే సమ్మె డిమాండ్ల మీద ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు మన్నెం బిక్షం, గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఇరిగి ఎల్లేష్, పోట్టపంగి సైదులు, మైనం మల్లయ్య యాదగిరి, దున్న అనిల్ కుమార్, కొత్తపల్లి నరేష్, శ్రీశైలం, శ్రీకాంత్, లింగమ్మ, నవనీత, భద్రయ్య, ఈశ్వర్, లింగమ్మ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్‌లో..

నకిరేకల్ : గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారంతో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 16వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతు ప్రకటించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వంటేపాక వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి లూర్దు మారయ్య, మండల కార్యదర్శి సాకుంట్ల నరసింహ, గ్రామపంచాయతీ కార్మికులు వెంకట్ రెడ్డి, సైదులు, యాదమ్మ, అలివేలు, యశోద తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రను విడిచిపెట్టి జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె శుక్రవారం 16వ రోజున నాంపల్లి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ నాంపల్లి మండల నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, హరికృష్ణ, వెంకటయ్య, యాదగిరి, స్వామి, శంకర్, జుమ్మిలాల్, గిరి, నిరంజన్, అక్బర్ అలీ, గణేష్, అరుణ, యాదమ్మ పార్వతమ్మ, సులోచన, తదితరులు పాల్గొన్నారు.


'గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి'

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో ప్రారంభించిన గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర రెండవ రోజు శుక్రవారం నార్కట్‌పల్లికి చేరుకున్న సందర్భంగా సీపీఐ(ఎం), కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. సంఘర్ష యాత్ర బృందం సభ్యులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అద్దె భవనాలలో ఉన్న గురుకులాలకు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, నూతన జాతీయ విద్య విధానాన్ని రద్దు చేయాలని, అదేవిధంగా నార్కట్‌పల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, తదితర విద్యా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్, ఆమనగంటి గోపీనాథ్, లక్ష్మణ్, సైదా, రమేష్, రవీందర్, జగన్, వీరన్న, తరుణ్, సంపత్, రాహుల్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధి పనులు వేగవంతం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా చేస్తున్నామని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీలోని 8 వార్డు చంద్రపురి కాలనీలో నిర్మించే ఓపెన్ డ్రెయినేజీ స్థలాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామ దుర్గారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, జిట్టా బొందయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌కు ఓటు వేస్తే చీకటి రోజులే

●ఎమ్మెల్యే భాస్కర్‌రావు ●మిర్యాలగూడ రైతు వేదిక వద్ద నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ

వ్యవసాయానికి మూడు గంటలు కరెంటు సరిపోతుందని కాంగ్రెస్ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అన్నారని, అలా అని కాంగ్రెస్‌కు ఓటు వేస్తే తెలంగాణకు చీకటి రోజులే మిగులుతాయని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు శుక్రవారం మిర్యాలగూడ రైతు వేదిక వద్ద రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసిస్తూ నిరసన తెలిపారు. అనంతరం సమావేశం నిర్వహించి మూడు పంటలు, 24 గంటలు కరెంటు అవసరమని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యవసాయం పట్ల కనీస అవగాహన లేకుండా రేవంత్‌రెడ్డి మాట్లాడడం సరి కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో 24 గంటల విద్యుత్ అందడం వల్ల ఆ ప్లాంట్ సక్రమంగా నడుస్తుందని ఇప్పుడు దాని విలువ 15 కోట్లకు చేరిందని తెలిపారు. 24 గంటలు విద్యుత్ అందించి మూడు పంటలు పండిస్తున్న కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు మద్దతు నిలవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో మరొకసారి అవకాశం ఇస్తే పొలాలకు వెళ్లే రహదారులను డాంబర్ రోడ్డులుగా ఏర్పాటు చేస్తానన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం గ్రామ పంచాయతీకి 50 లక్షలు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ చిట్టిబాబునాయక్, మిర్యాలగూడ ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్ బంటు శ్రీనివాస్, రైతుబంధు సమితి మండల నాయకులు గడుగోజహ ఏడుకొండలు సర్పంచులు మార్కెట్ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ పందిరి యాదమ్మ మృతి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మాజీ జెడ్పీటీసీ పందిరి యాదమ్మ అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. పందిరి యాదమ్మ ఉపాధ్యాయురాలుగా 35 సంవత్సరాలు సేవలందించి యూటీఎఫ్ సంఘంలో చురుకుగా పనిచేశారు. అనంతరం నాటి ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య ప్రోత్సాహంతో 2006లో నకిరేకల్ జెడ్పీటీసీగా సీపీఐ(ఎం) నుండి పోటీ చేసి గెలుపొంది 2011 వరకు కొనసాగారు. ఆమె మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.


కేవీపీఎస్ సంతాపం

నల్లగొండ కలెక్టరేట్ : నకిరేకల్ మాజీ జెడ్పీటీసీ, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ సభ్యురాలు పందిరి యాదమ్మ హైదరాబాదులో చికిత్స పొందుతూ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతికి కేవీపీఎస్ నల్లగొండ జిల్లా కమిటీ సంతాపాన్ని ప్రకటిస్తూ ఒక ప్రకటనలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు తప్పకుండా అంత్యక్రియలకు హాజరు కావాలని కోరారు. నేడు నకిరేకల్‌లో అంత్యక్రియలు జరపనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు కేవీపీఎస్ జిల్లా కమిటీ ప్రకటనలో పేర్కొంది.

పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలి

నకిరేకల్ : నకిరేకల్ మండలంలో ఓటర్ జాబితాను పారదర్శకంగా రూపొందించాలని తహసిల్దార్ ప్రసాద్ నాయక్ బీఎల్ఓ, సూపర్వైజర్లకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీఎల్ఓలు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వివి ప్యాట్ వినియోగంపై ఓటర్లను చైతన్యం చేసేందుకు సంచార ప్రదర్శన వాహనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ యశ్వంత్, ఆర్ఐలు ప్రవీణ్ రాంప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
3
శనివారం 22 జులై 2023



విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

నవతెలంగాణ-చివ్వెంల



విద్యుద్ఘాతంతో యువకుడు మృతి చెందిన సంఘటన మోదిన్‌పురం గ్రామసమీపంలో చోటు చేసుకుంది.ఎస్సై విష్ణుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం..పాండ్యనాయక్ తండాకు చెందిన ధరావత్ మధు(23) మోదిన్‌పురం గ్రామ శివారులో యున్న తన పొలం గట్ల మధ్య నడుస్తుండగా అప్పటికే తెగిపడి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు వైర్లను తగలడంతో విద్యుద్ఘాతమైంది.గమనించిన చుట్టుపక్కల రైతులు సూర్యాపేట ఆస్పత్రికి తరలించారు.అప్పటికే మృతి చెందాడు. మృతదేహానికి పోలీసులు పోస్టుమార్టం చేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు.మృతుని తండ్రి బాబు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువతిని చేరదీసిన అంగన్వాడీలు



గరిడేపల్లి :మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో శుక్రవారం ఒక మతిస్థిమితం లేని యువతి సెంటర్‌లో నిస్సాహాయస్థితిలో ఉండడం చూసి ఆమెను అంగన్‌వాడీ సెంటర్ల టీచర్లు చేరదీశారు.యువతిని వివరాలు అడుగగ యువతి ఏమీ చెప్పకపోవడంతో మతిస్థిమితం లేదని గుర్తించిన అంగన్వాడీ టీచర్లు ఆమెకు భోజనం పెట్టించి సఖి సెంటర్‌కు అప్పగించారు.ఈ కార్యక్రమంలో సఖీ సెంటర్ సిబ్బంది సుజాత, బాలరక్షణ అధికారి సాయితిలక్, అంగన్‌వాడీ టీచర్లు ఎల్లావుల మల్లమ్మ,సైదమ్మ గ్రామస్తులు ఎస్‌కె.చాంద్‌మియ్యా, తుమ్మల వెంకటేశ్వర్లు,అప్పారావు పాల్గొన్నారు.

సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

- బియ్యం డెలివరీలో ఇబ్బందుల్లేకుండా చూడాలి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో సీఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువు లోపు పూర్తి చేసి ఎఫ్‌సిఐకి అందించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో రైస్‌మిల్లర్లు,ఎఫ్‌సీఐ, సివిల్‌సప్లయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో మిల్లర్లకు కేటాయించిన సీఎంఆర్ డెలివరీ చేసేందుకు సరిపడా గోదాంలు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని కలెక్టర్ దృష్టికి మిల్లర్లు తీసుకురావడంతో బియ్యం నిల్వలకు సరిపోను గోదాములను ఏర్పాటు చేయాలని ఎఫ్‌సీఐ అధికారులను ఆదేశించారు.సీఎంఆర్ డెలివరీలో ఇబ్బందుల్లేకుండా చూడాలన్నారు.రబీ, ఖరీఫ్ సీజన్‌లకు 4లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ కావాల్సి ఉందని, ముందుగా 77 వేల మెట్రిక్‌టన్నుల నిల్వలకు సరిపోను స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారు.మిగిలిన బియ్యం నిల్వలకు త్వరలో గోదాములు కేటాయిస్తామని ఎఫ్‌సీఐ అధికారులు కలెక్టర్‌కు వివరించారు.మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు సోమనర్సయ్య మాట్లాడుతూ వర్షాలు, హమాలీల కొరత, రైల్వేవ్యాగన్స్ సకాలంలో రాకపోవడంతో సీఎంఆర్ బియ్యాన్ని సకాలంలో అందించలేకపోతున్నామని తెలిపారు.ఎఫ్‌సీఐ అధికారులు తరుచుగా తనిఖీలు చేయడంతో దిగుమతులలో జాప్యం జరగడంతోనే ప్రభుత్వం కేటాయించిన సీఎంఆర్ లక్ష్యాన్ని మిల్లర్లు చేరుకోవడం లేదని తెలిపారు.సెప్టెంబర్ చివరి వరకు కేటాయించిన సీఎంఆర్ లక్ష్యాల మేరకు అందిస్తామని మిల్లర్లు కలెక్టర్‌కు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఐ ఏరియా మేనేజర్ వరుణ్‌సూద్, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎ.వెంకట్‌రెడ్డి, హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్, డీఎం సివిల్ సప్లై రాంపతి, పుల్లయ్య, రైస్‌మిలర్స్ యజమానులు,ఎఫ్‌సీఐ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మణిపూర్‌లో హింసకాండకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మణిపూర్‌లో హింసకాండకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.మణిపూర్‌లో కుకి మహిళలను వివస్త్రను చేసి లైంగిక దాడి జరిపి, వారిని నగ్నంగా ఊరేగించి అత్యాచారాన్ని చేసి హత్య చేసిన ఇద్దరిపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో చెలరేగుతున్న హింసను నివారించి శాంతియుత, సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఆ రాష్ట్రంలో పరిస్థితిని అదుపు చేయడంలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ విఫలమైందన్నారు.మణిపూర్ పరిస్థితులపై వ్యాఖ్యానించడానికి, స్పందించడానికి కూడా దేశ ప్రధానికి ఇన్ని రోజులు సమయం పట్టిందా అని ప్రశ్నించారు.చివరకు సుప్రీంకోర్టు స్పందించి హింసను నివారించడానికి చర్యలు తీసుకుంటారా లేక మమ్మల్ని తీసుకో మంటారా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పడంలో ముఖ్యమంత్రి బీరన్‌సింగ్ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఆందోళన రేకెత్తిస్తున్న ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఏ మాత్రం తాత్సారం చేసినా ఈ పరిణామాల దుష్ప్రభావం మిగతా ఈశాన్య రాష్ట్రాలపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ ఘటనకు దేశ ప్రధాని మోడీ బాధ్యత వహించాలని కోరారు.వెంటనే మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని, నాగులకు, కుకి గిరిజనులకు భద్రత కల్పించాలన్నారు. కేంద్రహోంమంత్రి అమిత్‌షాపై విచారణ చేపట్టాలని కోరారు. అల్లర్లకు గురైన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఘటనపై సిట్టింగ్ జడ్జిడతో న్యాయ విచారణ జరిపించాలని కోరారు.

నెల్లుట్ల రాజుకు పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరి

మద్దిరాల మండలకేంద్రంలో నాలుగురోజుల కింద విద్యుద్ఘాతంతో నవతెలంగాణ తిరుమలగిరి మండలరిపోర్టర్ నెల్లుట్ల రాజు తండ్రి నెలుట్లసోమయ్య అకాలమరణం చెందారు.ఈ మేరకు శుక్రవారం వారి స్వగ్రామమైన మద్దిరాలలో రాజు కుటుంబాన్ని ఎంఎస్‌పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందు కూరి సోమన్నమాదిగ, ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి బాలయ్యమాదిగ, ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీనుమాదిగ, ఎమ్మా ర్పీఎస్ మద్దిరాల మండల ఇన్‌చార్జి రాంపాక సత్యంమాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొడిశాల లింగయ్యమాదిగ పాల్గొన్నారు.





మద్దిరాల :నవతెలంగాణ తిరుమలగిరి రిపోర్టర్ నెల్లుట్లరాజు తండ్రి నెల్లుట్ల సోమయ్య ఇటీవల విద్యుద్ఘాతంతో మృతి చెందారు.శుక్రవారం రాజుతో పాటు కుటుంబసభ్యులను నవతెలంగాణ ఏడీవీటీ డివిజన్ ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ కొలిశెట్టి యాదగిరిరావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాజు సోదరులు నవీన్, నటరాజు, నవతెలంగాణ రిపోర్టర్ శ్యాంబాబు, కృష్ణ,సాగర్,ఉదయ్, లింగేష్,కర్నాకర్, తదితరులు పాల్గొన్నారు.



'శ్రీ చైతన్య' యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలయాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, ఏఐఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి డిమాండ్ చేశారు.వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక డీఈఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో వారు మాట్లాడారు.అక్రమంగా పుస్తకాలు అమ్ముతున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని 11రోజుల కింద కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్‌డలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.కలెక్టర్ ఎంక్వయిరీ చేసి పాఠశాలను సీజ్ చేయాలని కోరారు.కానీ డీఈఓ ,ఏడీ కుమ్మక్కై సరైన విచారణ జరపకుండా తాత్సారం చేస్తూ ముడుపులు తీసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.కలెక్టర్ ఆదేశాలను డీఈఓ ఎందుకు తుంగలో తొక్కుతున్నారని ప్రశ్నించారు. పాఠశాల యాజమాన్యంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.పాఠశాలలో పుస్తకాలు అమ్మతూ, షూ,టై,బెల్టులు, డ్రెస్సులపేర రూ.వేలు పిల్లల నుండి గుంజుతున్నారని విమర్శించారు. విద్యాశాఖ అధికారులకు దరఖాస్తు చేసి దండం పెట్టినా కూడా పట్టించుకోవడం లేదని, ధర్నాలను పోలీసుల చేత అడ్డుకొని అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. నిజాలను నిర్భయంగా మాట్లాడుతుంటే కేసులు పెట్టడం సరికాదని, వెంటనే డీఈఓ, ఏడీలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా కలెక్టర్, స్థానిక విద్యుత్ శాఖ మంత్రి స్పందించి డీఈవో పై చర్యలు తీసుకోనీ, శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరారు.నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ వర్మను పోలీసులు అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, దూదిపాలప్రవీణ్, మహేశ్,మురళీ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బానోత్ వినోద్, సుమన్,నాని, మహేష్, వినయ్, ఉజ్వల్, ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ, యశ్వంత్, మున్నా, తదితరులు పాల్గొన్నారు.



కోదాడ డీఎస్పీగా ప్రకాష్

నవతెలంగాణ-కొదదరూరల్

కోదాడ డీఎస్పీగా బి.ప్రకాష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఈయన గతంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని కుసాయిగూడలో ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు నిర్వర్తించారు.ప్రమోషన్ మీద ఫస్ట్ పోస్టింగ్ కోదాడకు డీఎస్పీగా వచ్చారు.గతంలో ఇక్కడ పనిచేసిన డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డిని డీజీపీ ఆఫీస్‌కు బదిలీ అయ్యారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీకి పలువురు సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలోకొస్తే మళ్లీ అంధకారంలోకి రాష్ట్రం



నవతెలంగాణ-చిలుకూరు

కాంగ్రెస్ అధికారంకొస్తే మళ్లీ రాష్ట్రం అంధకారంలోకి వెళ్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని బేతవోలు గ్రామంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి 9 ఏండ్లవుతున్నప్పటికీ ఏ ఒక్క గుంటభూమి కూడా ఎండిపోలేదన్నారు.దేశంలో రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతుబీమా అందిస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు.60 ఏండ్ల కాలంలో గత పాలకులు ఎవరూ చేయనివిధంగా సీఎం కేసీఆర్ చేస్తున్నారన్నారు.24 గంటల విద్యుత్ సరఫరా చేసే బీఆర్ఎస్ కావాలో..మూడుగంటల విద్యుత్‌ను సరఫరా చేసే కాంగ్రెస్ కావాలో ఆలోచించుకోవాలన్నారు. రైతు సమన్వయ సమితి మండలఅధ్యక్షులు దొడ్డ సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య,మాజీ సర్పంచ్ తాళ్లూరి పద్మ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొండా సైదయ్య ,మాజీ ఎంపీపీ బజ్జూర్ వెంకట్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.మౌలానా, చిలుకూరు, బేతవోలు సొసైటీ సంఘాల అధ్యక్షులు అలసకాని జనార్దన్, భాష్యం సైదులు,బీఆర్ఎస్ మండలకార్యదర్శి నలబోలు శ్రీనివాసరెడ్డి,బేతవోలు సొసైటీ ఉపాధ్యక్షులు అక్కినపల్లి జానకి, రామాచారి, నంద్యాలరాంరెడ్డి,పాలెఅన్నారం గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మేకల వీరభద్రయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

నవతెలంగాణ-పాలకవీడు

కాంగ్రెస్ మాయమాటలను నమ్మి మోసపోవద్దని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు.మండలపరిధిలోని గుడుగుంట్లపాలెం రైతు వేదికలో గురువారం ఆయన మాట్లాడారు.ఉచిత విద్యుత్‌పై ఆ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. రైతులకు నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు.రాష్ట్రంలో రైతుల సమగ్ర అభివృద్ధికి సీఎం కేసీఆర్ కట్టుబడిఉన్నాడన్నారు.దానికి నిదర్శనం నేడు రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలేనన్నారు.రైతుబంధు, రైతుబీమా, మిషన్ కాకతీయ ద్వారా చెరువులు జలకళను సంతరించుకొన్న సంగతి, ప్రతిపక్షాలకు కన్పించడం లేదా అని ప్రశ్నించారు..కాంగ్రెస్,బీజేపీ పాలిత రాష్ట్రాల్లో, ఆ మాటకొస్తే యావత్ దేశంలో తెలంగాణ రైతు పాలసీ కావాలని డిమాండ్స్ వస్తున్నా యన్నారు.కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజానీకం లేదన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిస్టిపాటి అంజిరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు మలిమంటి దర్గారావు, పీఏసీఎస్ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీధర్, కడియంవెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-కోదాడరూరల్

మణిపూర్‌లో స్త్రీలపై జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు వంటెపాక జానకియేసయ్య అన్నారు.శుక్రవారం నయానగర్‌లోని బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.మణిపూర్‌లో జరుగుతున్న సంఘటనలు సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉందన్నారు.తల్లిలాంటి ఆ స్త్రీలను భారతమాతగా, గౌరవంగా పిలుచుకునే స్త్రీలను అవమానకరంగా ఊరేగించడం వారిపై అత్యాచారం చేసి వారిని దారుణంగా హత్య చేయడం దారుణమైన సంఘటన అన్నారు.దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ రెవరెండ్ వి.ఏసయ్య, రెవజోసఫ్ రాజు, పాస్టర్ ప్రభుదాస్, పాస్టర్ రమేశ్, పాస్టర్ పౌల్‌చారి,పాస్టర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ రాష్ట్ర ఘటనపై కేంద్ర ప్రభుత్వ వైఖరిపై నిరసనగా నడిగూడెం మండల కేంద్రంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కాసాని కిశోర్ మాట్లాడారు.మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య రెండు నెలల నుండి హింస చెలరేగి వందల మంది ప్రాణాలు పోతున్నా ఒక మహిళలను నగ్నంగా ఊరేగించి హింసించి అత్యాచారం చేసినా దేశ ప్రధాని మోడీ నీరో చక్రవర్తిలా ప్రవరిస్తున్నారని విమర్శించారు.ఆ రాష్ట్రం సమస్య పరిష్కరించకుండా ప్రపంచ దేశాలు తిరుగుతూ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టడం కాకుండా, జాతుల మధ్య వైరం సృష్టిస్తుందన్నారు.ప్రపంచ దేశాల ముందు మన భారతదేశం ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షుడు జమ్మి ఎల్లయ్య నాయకులు కాసానిరాంబాబు, కోరట్ల బ్రహ్మయ్య వినోద్ ,బొడ్డు సిద్దు, కోటిసైదులు, లింగయ్య, అంజి, తదితరులు పాల్గొన్నారు.



నడిగూడెంలో...



కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం పట్టణంలోని ఆ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ,బ్లాక్, మండల,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడారు.క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.బూత్, వార్డు,గ్రామ,మండల, బ్లాక్, నియోజకవర్గస్థాయిలో పూర్తిస్థాయిలో మహిళా కమిటీలు యుద్ధప్రతిపాదికన వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు జీఓ 60ను అమలుచేయాలి

నవతెలంగాణ-మఠంపల్లి

గ్రామపంచాయతీ కార్మికులకు జీఓ 60 అమలుచేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్ అన్నారు.శుక్రవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్‌మియా, ఆర్.వాలీబాయ్, ఇంటి రవి,ఎం. మైసయ్య, మోతీలాల్ గుర్వారెడ్డి, దేవదానం, వీరస్వామి, రహీం, పాండునాయక్, కోటేశ్వరమ్మ, మమత, శ్రీను, కోటేశ్వర్‌రావు, అంజయ్య,సామేలు, గురవయ్య, చిన్నయ్య, రామ్‌లాల్, వెంకటేశ్వర్లు, సైదులు, సంతోషమ్మ, రాము, మర్రి వెంకటేశ్వర్లు, సైదా, సీత తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: జీపీ కార్మికుల సమ్మె కొనసాగింది.జీపీ కార్మికులు భజనలు, ఆటా పాటలతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీసభ్యులు రణపంగ కృష్ణ, జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రణపంగవెంకన్న, నకిరేకంటి నర్సయ్య కార్మికులు గుగ్గిళ్ల ఏడుకొండలు, రవి, సైదులు, నరేష్, ఎల్లమ్మ, ముత్తమ్మ, నాగరాజు, వెంకన్న, శివ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్‌లో...

తిరుమలగిరి: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో దూపటి బక్కయ్య, సామల నాగయ్య, శోభ, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: జీపీ కార్మికుల సమ్మెకు సీపీఐ(ఎం) మండలకార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు.మండల ప్రత్యేకఅధికారి సురేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ,హరీష్, ఆనంద్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చివ్వెంల: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు సమ్మె నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సాగర్, భిక్షం, కృష్ణ, మురళి, శంకర్, రవి, రాణి,శ్రీను,రాంబాబు, నాగరాజు, ఐలయ్య,మంగ, ఉప్పలయ్య, పూలమ్మ, ప్రసాద్, నాగులు,మోహన్, సురేష్ పాల్గొన్నారు.



తిరుమలగిరిలో...



మున్నూరుకాపు సత్రం అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి క్షేత్రంలోని శ్రీకృష్ణదేవరాయ మున్నూరుకాపు నిత్యాన్నదానం సత్రం అభివృద్ధికి సహకరించాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవులరామారావు, రాష్ట్ర కార్యదర్శి కోల నాగేశ్వరరావు కోరారు.శుక్రవారం మట్టపల్లిలోని అన్నదాన సత్రంలో అన్నదాన సత్ర కమిటీ అధ్యక్షులు తోట వెంకయ్య నాయుడు అధ్యక్షతన ముఖ్యనేతల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్రం అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహాయసహకారాలు అందించాలని కోరారు.రాజ్యాధికారం సాధించేందుకు కలిసికట్టుగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో కో కన్వీనర్ ఆకుల నాగేశ్వరరావు, బజ్జూరి నారాయణస్వామి, విజయశ్రీ, పాడి కాశయ్య, తుమ్మల నారాయణ, శాసనాల నాగసైదయ్య,పి. జగన్మోహన్‌రావు, విజయ, మాధవి, తిరుపతి, వెంకయ్య, గంధం సైదయ్య అచ్యుతరావు, తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

నవతెలంగాణ-తుంగతుర్తి

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని ఏనెకుంట తండాలో జిల్లా కలెక్టర్ పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు తన సాంస్కృతిక బృందం ఆధ్వర్యంలో పాటల రూపంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి మాట్లాడారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు.వేడి చేసి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి బృంద సభ్యులు గంట బిక్షపతి, వేముల శ్రవణ్, శంకర్, సాయి, సుధాకర్, నిర్మల, స్రవంతి, రాధ, ప్రియదర్శిని, ఇందిర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సంబంధిత సమస్యలపై బీఎల్‌ఓలకు శిక్షణ

నవతెలంగాణ-చింతలపాలెం

ఎన్నికల సంబంధిత సమస్యలపై శుక్రవారం బీఎల్‌ఓలకు శిక్షణ ఇచ్చామని తహసీల్దార్ వాజిద్‌అలీ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో బీఎల్‌ఓలు,సూపర్‌వైజర్లకు ఎన్నికలకు సంబంధించిన సమస్యలపై శిక్షణ ఇచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని వినతి

నవతెలంగాణ-నాగారం

మామిడిపల్లి గ్రామంలో ప్రభుత్వం పేదలకు ఇండ్ల నిర్మాణం కోసం కొనుగోలు చేసిన భూమిని అర్హులైన వారికి పంపిణీ చేసి, పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కడియంకుమార్ మాట్లాడుతూ మామిడిపల్లిలో 23 ఏండ్ల కింద ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు సర్వేనెం.9లో ఆరెకరాల ఇండ్లస్థలాన్ని కొనుగోలు చేసి నేటికి ఇవ్వలేదన్నారు.గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలు ప్రభుత్వం కొనుగోలు చేసిన స్థలంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటుంటున్నారని తెలిపారు.అధికారులు భూమిని సర్వే చేసి నిరుపేదలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కండె భిక్షం, గూడపూడివెంకటేశ్వర్లు, పడిశాలమంజుల, సువర్ణ, ప్రమీల, యాదమ్మ సోమలక్ష్మి లింగమ్మ, ఉప్పలమ్మ, ఒక్కమ్మ లక్ష్మి, రామతార, మల్లమ్మ సోమక్క పాల్గొన్నారు.



రైతు సమన్వయసమితి మండల అధ్యక్షునిగా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మఠంపల్లి

రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షునిగా యాతవాకిళ్లకు చెందిన మచ్చ వెంకటేశ్వర్లను శుక్రవారం ఎన్నికయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే సైదిరెడ్డికి, బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ జగన్ నాయక్, ఎంపీపీ మూడవ పార్వతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఇరుగుపిచ్చయ్య, యాతవాకిళ్ల సర్పంచ్ కోలాహలం లక్ష్మీనర్సింహారాజు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బూసిపల్లి వెంకటరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు నాగయ్యయాదవ్, ఎస్సీ సెల్ మండల విభాగం నాయకులు కుర్రి కాశయ్య, కొత్తూరువెంకన్న, గొట్టంప్రకాష్, సవ్వాజిసైదులు, బైరిశ్రీను, కాంతారావు, కోటానాయక్, శివారెడ్డి, నరేందర్, రాజు, మైబుసుభాని తదితరులు పాల్గొన్నారు.



వైరల్ ఫీవర్‌పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్

మన ఆరోగ్యం మన చేతిలో ఉంచుకునే విధంగా ముఖ్యంగా వైరల్ ఫీవర్‌ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సారాజీపేట పిహెచ్.డాక్టర్ నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం వారు స్థానికంగా మాట్లాడుతూ వర్షాకాలం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలన్నారు ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఎక్కువ కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను వానకు బయటకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. వానలో తడిసి జలుబు గొంతు నొప్పి వస్తే వెంటనే హాస్పటల్ కు రావాలని తెలిపారు. ఆలస్యం చేయకూడదని సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ- వలిగొండరూరల్



మండలంలోని ఏదుళ్లగూడెంకు చెందిన వెంకులుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.34,500 చెక్కును జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పగిడిమర్రి వీరేశం,మోడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను శిక్షించాలి

నవతెలంగాణ - భువనగిరి

మణిపూర్‌లో ఆదివాసి గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించి ,మణిపూర్ రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బొల్లు యాదగిరి, కొండమడుగు నర్సింహ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మణిపూర్‌లో ఎనిమిది వారాలుగా అడ్డు అదుపు లేకుండా కొనసాగుతున్న జాతుల హింసకు పరాకాష్ట , గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై లైంగిక దాడికి పాల్పడి అందులో ఇద్దరిని దారుణంగా హత్య చేయడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. దోషులను కఠినంగా శిక్షించడంతో పాటు ఆ రాష్ట్రంలో చెలరేగుతున్న హింసను నివారించి సాధారణ పరిస్థితులు నెలకొనేలా సకల చర్యలు తీసుకోవాలని కోరారు. రిజర్వేషన్ల సమస్యను సక్రమంగా పరిష్కరించకుండా వివాదాస్పదం చేసి ఘర్షణ వాతావరణం నెలకొల్పడానికి బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం కారణమైందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్న ఈ సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.



మోత్కూరు

ఇలాంటి బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఈ ఉన్మాదుల నుండి మహిళలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

మోత్కూరు: మతోన్మాద ఉన్మాదానికి బలైన మణిపూర్ ఘటనకు కేంద్రమే బాధ్యత వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనను నిరసిస్తూవ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మోత్కూరు మున్సిపల్‌కేంద్రంలోని సుందరయ్య కాలనీలో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణిపూర్ ఘటన ప్రతిపౌరున్ని కలిచివేసిందన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మత ఘర్షణలు, దళితులు, మైనార్టీలపై దాడులు,లైంగికదాడులుపెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకురాళ్లు గుండు లక్ష్మీ సబిత, గుడిపూడి కల్యాణి, శారద, నీల సావిత్రి, ఎండి. సహారా, నర్సమ్మ, జెటంగి మమత, సూరారం నీలమ్మ, అర్ల నర్సమ్మ, పోచం శోభ, నవనీత, రావుల శోభ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : మణిపూర్ లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి ,గ్యాంగ్ రేప్ చేసిన సంఘటనపై తక్షణం విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు. ఆలేరు శుక్రవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ మణిపూర్ లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి గ్యాంగ్ రేప్ చేసిన సంఘటనపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నా అక్కడ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టుకూడా లేదన్నారు. వెంటనే వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

నిత్య పోరాటశీలి వద్దేమాన్ శ్రీనివాసులు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

నిత్య పోరాట శైలి వద్దేమాన్ శ్రీనివాసులు అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ.ఎగ్బాల్ అన్నారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం ఎస్‌రెడ్డి భవనం ఆవరణలో సీపీఐ(ఎం) మండల నాయకులు వద్దేమాన్ శ్రీనివాసులు ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్బాల్, ఆ పార్టీ మండల కార్యదర్శి వెంకటేష్‌తోకలిసి శ్రీనివాస్‌చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాసులు నిరంతరం పేదల పక్షపాతిగా వ్యవహరించే వారని, వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం ముందుండే వారని పేర్కొన్నారు. శ్రీనివాసులు లేని లోటు ప్రాంత వృత్తిదారులకు, పేదలకు , సీపీఐ(ఎం)కు తీరని లోటని పేర్కొన్నారు. పట్టణంలో పార్టీ నాయకత్వంలో పేదలను సమీకరించి భూ పోరాటాలు నిర్వహించి 700 మంది పేదలకు పట్టాలు ఇప్పించిన మహత్తరమైన పోరాటంలో ఆయన అగ్రభాగాన నిలిచారని గుర్తుచేశారు. కార్మికులు, కర్షకులు పేదల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించడమే వద్దేమాన్ శ్రీనివాసులకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ



కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మెన్ మోరిగాడి చంద్రశేఖర్, సీఐటీయూ పట్టణ కన్వీనర్ మోరిగాడి రమేష్, రైతు సంఘం కార్యదర్శి సూదగాని సత్య రాజయ్య, సీఐటీయూ నాయకులు వద్దేమాన్ బాలరాజు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొమ్మ కంటి లక్ష్మీనారాయణ,మోరిగాడి అజయ్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు వద్దేమాను విప్లవ్, భువనగిరి గణేష్ ,మోరిగాడి అశోక్ , మొరిగారి అంజయ్య, కటకం సుదర్శన్, మైలారం రమేష్, గజ్జల నరసింహులు, గనగాని రాజు, ఎర్ర రాజు, దండు నాగరాజు, ఎండి మతిన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ కావాలి

- డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ- భువనగిరి



అధికారపక్షంలో ఉన్న ఎమ్మెల్యే డ్రైవింగ్ లైసెన్సులు ఇవ్వడం కాదని అ,ధిష్టానంతో మాట్లాడి రైతులకు రుణమాఫీ చేయించాలని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు శుక్రవారం స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 18 నుండి 27 ఏండ్లు పూర్తి చేసుకున్న యువతీ యువకులందరికీ 24 వీలర్లతో పాటు డ్రైవింగ్ లో ప్రాణ రక్షణ కోసం హెల్మెట్లు అందజేయబోతున్నట్టు వారు మీడియా ముఖంగా తెలియజేశారన్నారు. భువనగిరి ఎమ్మెల్యే ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలయ్యారన్నారు. తెలిపారు. త్వరలో భువనగిరి నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున కార్యాచరణ మొదలు పెడతామని హెచ్చరించారు. విలేఖర్ల సమావేశంలో మున్సిపల్ మాజీచైర్మెన్ దోనకొండ వనిత, మాజీ పట్టణ అధ్యక్షులు బీసుకుంట సత్యనారాయణ, నాయకులు చిక్కుల వెంకటేష్, కూర వెంకటేష్ పాల్గొన్నారు.

కాలుష్యపు కోరల నుండి రక్షించాలి

నవతెలంగాణ- బీబీనగర్



మండలంలోని రాఘవపురం గ్రామంలో ఉన్న తిరుమల ట్రేడింగ్ కంపెనీ నుండి వెలువడే పొగా, దుర్వాసన నుండి ప్రజలను రక్షించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్లోళ్ల శ్యామ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఐదు రోజులుగా గ్రామస్తులు చేపట్టిన ధర్నాకు శుక్రవారం సంఘీభావం తెలిపి మాట్లాడుతూ కంపెనీ నుండి వెలవడుతున్న కాలుష్యానికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు వెంటనే గ్రామస్తులకు తెలియపరచాలని డిమాండ్ చేశారు. కంపెనీ యాజమాన్యం మొండి వైఖరి విడాలన్నారు.

నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్

నవతెలంగాణ -అడ్డగుడూర్

భారీ వర్షాలు పడుతున్నందున తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ శుక్రవారం మండల విలేఖరితో ఫోన్ సంభాషణలో తెలిపారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అవసరం అయితే తప్ప బయటకు రాకూడదని కోరారు. ప్రజలు సాధ్యమైనంత వరకుఇండ్లలోనే ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.డ్రెయినేజీ, కాలువలు వాగులువంకల వద్దకు ప్రజలు వెళ్లకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కరెంట్ స్తంభాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకకూడదన్నారు. అధికారులు వీలైనంత వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ముఖ్యంగా ఆయా గ్రామాల్లో ఉండే బీఆర్ఎస్ నాయకులు, యువకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

దేవాలయాలకు నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని తుక్కాపురం గ్రామంలో శ్రీ రంగనాయక , ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామస్తులు శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తో ఫోన్లో మాట్లాడారు. మంత్రి హామీ ఇవ్వడంతో దేవాదాయ శాఖకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే లెటర్ రాశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు రసాల శేఖర్, సీనియర్ నాయకులు పుట్ట వీరేష్, నల్లమాస సత్యనారాయణ, కొల్లోజీ వెంకటచారి, జనగాం మహేష్, పడమటి జైపాల్ రెడ్డి, జక్కిడి శేఖర్ రెడ్డి, దేవాదాయ కమిటీ చైర్మెన్ పుట్ట కృష్ణ, గౌరవ అధ్యక్షులు రాంధర్ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో నాలుగు మేకలు మృతి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

కుక్కలదాడిలో నాలుగు మేకలు మృతిచెందినసంఘటన శుక్రవారం యాదగిరిగుట్ట మండలంలోని రాళ్ల జనగాంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన రైతు తెల్జూరి రమేష్ మేకలను దొడ్డిలో కట్టేశాడు. కుక్కలు మేకలదొడ్డిపై దాడి చేసి నాలుగు మేకలను చంపేశాయి. వాటి విలువ సుమారురూ.25వేలు ఉంటుంది.నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

మున్సిపల్ సమావేశానికి కౌన్సిలర్లు ,కౌన్సిల్ సభ్యులు డుమ్మా

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం చైర్మెన్ వస్పరి శంకరయ్య అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లు ,కౌన్సిల్ సభ్యులు హాజరు కాలేదు. కౌన్సిల్ సాధారణ సమావేశంలో కమిషనర్ పి. చక్రపాణి, ఐదు రోజుల నుండి వరుసగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు అంశాలపై సభ్యులతో చర్చించారు. ఇతర అంశములపై చర్చించి ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్, కౌన్సిలర్లు బేతి రాములు, ఆర్ నరసింహులు, సంగు భూపతి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

మురుగునీటి సమస్యను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ- బీబీనగర్

మండల కేంద్రానికి సమీపాన పేద ప్రజల కోసం ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ కాలనీ లో మురుగునీటిసమస్యను పరిష్కరించాలని శుక్రవారం కాలనీవాసులు స్థానిక తహసీల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాలనీ సమీపాన అనుకొని వెలసిన ప్రైవేటు వెంచర్ యాజమాన్యాలు మురుగు నీరు పోకుండా అడ్డంగా మట్టి పోయడంతో నీరు అంతా కాలనీ రహదారిపై ప్రవహించి కుంటలాగా ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల శ్రీనివాస్, పంజల జంగయ్య గౌడ్, మీసాల మధు, పొట్ట వెంకటేష్, పొట్ట సత్యనారాయణ, వల్లపు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పట్ల మొండి వైఖరి వీడాలి



బొమ్మలరామారం

- గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జిల్లా జేఏసీ చైర్మెన్ దాసరి పాండు

నవతెలంగాణ -బొమ్మలరామరం

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులపట్ల మొండివైఖరి వీడి వెంటనే చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా జేఏసీ చైర్మెన్ దాసరి పాండు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో సమ్మెలో భాగంగా జీపీ కార్మికులు రోడ్డుపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ర్యకల శ్రీశైలం, ఆ యూనియన్ నాయకులు సిద్దంకి యాదగిరి, లక్ష్మీకాంత్, నరసింహ, సాయిలు ,మైసయ్య, రాములు, బాలయ్య, కొండమడుగు ,బాలయ్య, సత్తయ్య,బాలమణి, ఎల్లమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

మోటకొండూర్ : సమస్యలను పరిష్కరించాలని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 16వ రోజుకు చేరుకుంది. ఎంపీడీఓ ఆఫీస్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శన చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జేఏసీ మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్ ,బోగారం వీరస్వామి, బొట్ల గణేష్, గంధమాల నరసింహ ,శాతం పాండు, ఇంద్రాల లలిత, ఈరమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



మోటకొండూరు

యాదగిరిగుట్టరూరల్ : యాదగిరిగుట్ట మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మెకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య శుక్రవారం మద్దతు తెలిపి, వారి నిరసనకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, పట్టణ సెక్రెటరీ జనరల్ ఆకుల గణేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ భరత్ గౌడ్, గుడ్ల నరేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామన్నపేట : ఏండ్ల తరబడి చాలీచాలని వేతనాలతో గ్రామాలను పరిశుభ్రపరుస్తూ వెట్టిచాకిరి చేస్తున్నా పారిశుధ్య కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వానికి కనికరం కలగకపోవడం విచారకరమని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రదర్శిని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని శుక్రవారం ఆమె సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయపంచాయతీ కార్యదర్శిగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గద్దపాటి రమేష్,పావిరాల నరసింహ, మేడి సంతోష్, నకరికంటి నరసింహ, గట్టు రమేష్, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యునియన్ జిల్లా అధ్యక్షులు బండెల బిక్షం,మండల కార్యదర్శి నకిరెకంటి రాము, పాలెం స్వామి, శ్రీనివాస్ చారి, ముత్యాల సాయిలు, గాదె ఎల్లయ్య, బూడిది మారయ్య అనెగంటి మహేష్, కొండగడప నవీన్, కందుల నరసింహ, మంటి నాగరాజు, కొమ్ము లక్ష్మమ్మ, పెద్ద లక్ష్మమ్మ,కాడ యాదమ్మ, బొడ్డు రమేష్, గాదె యాదయ్య, తుర్కపల్లి రాములు,మంచాల రేణుక, నకరికంటి ప్రమీల, మంటి నాగరాజు, నకరికంటి సుదర్శన్, చిత్ర కంటి శోభ కొమ్ము కవిత బందెల, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్

బీబీనగర్: గ్రామపంచాయతీ కార్మికులు శుక్రవారం మండల కేంద్రంలో బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు గ్రామాల్లోని పారిశుధ్యాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ గ్రామాల్లో గ్రామ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ



చౌటుప్పల్

యూనియన్ నాయకులు బాలయ్య, సిల్వర్ రమేష్, పొట్ట రవి, తొర్రి యాదగిరి, కొరిమిళ్ల మాధవి, మునిగళ్ల స్వామి, తిక్క యాదగిరి, లింగం, ఎర్రగుంట పద్మ, మన్నే సుగుణమ్మ, చల్ల యాదగిరి, పొట్ట మైసమ్మ, ఊట్ల లింగమ్మపాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా మల్టీపర్పస్ పేరుతో చాకిరి చేయిస్తున్నారని సీపీఐ(ఎం) సీనియర్ జిల్లా నాయకులు గూడూరు అంజిరెడ్డి అన్నారు .శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతూ కార్మికులను రెగ్యులర్‌చేసి చేసి కనీస వేతనం 21 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్ర రెడ్డి,కార్మికులు నరసింహ ,గంగయ్య ,భీమయ్య ,బాబు ,స్వామి ,జయమ్మ ,పద్మ సుగుణమ్మపాల్గొన్నారు .

చౌటుప్పల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ పట్టణకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారం 16వ రోజు కొనసాగింది. కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తంచేశారు. ఈ సమ్మెకు పంతంగి గ్రామ డీవైఎఫ్ఐ కమిటీ సంఘీభావం తెలిపింది. సంఘం జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామస్తుల సంరక్షణకు నిత్యం పాటుపడే కార్మికులు రోడ్డెక్కి సమ్మె చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. నిత్యం వెట్టిచాకిరి చేస్తూ ఉద్యోగ భద్రత లేకుండా కాలం వెల్లదీస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ప్రకటించాలని డిమాండ్‌చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్, భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమ్మెలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె.మదార్, సంఘం నాయకులు సుక్క శ్రీకాంత్, నక్క నాగరాజు, బోయ సాయికిరణ్, గుడ్డేటి నవీన్, రొడ్డ శ్రీకాంత్, మీసాల లింగయ్య, కార్మికులు గుడ్డేటి పాపయ్య, నర్సింహా, ఎర్ర రాజు పాల్గొన్నారు.ఐద్వా ఆధ్వర్యంలో కార్మికులకు భోజన సదుపాయం: చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు సమ్మె నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు శుక్రవారం ఐద్వా నాయకురాలు ఎమ్‌డి.రేష్మ ఆధ్వర్యంలో భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా, జిల్లాకమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, అబ్రహమ్, గ్రామ పంచాయతీ కార్మికులు గుడ్డేటి పాపయ్య నర్సింహా, మారమ్మ మంజుల, నవ్య ప్రమీల పాల్గొన్నారు.

కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ -భువనగిరి

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి , సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ యూనియన్ జిల్లా కమిటీఅధ్వర్యంలో శుక్రవారంమిషన్ భగీరథ యస్‌ఈ, ఈఈ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు సేఫ్టీ మేజర్స్ ఇవ్వాలని,రాత్రి వేళలో విధులు నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరికీ బ్యాటరీ ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నెల 31న మిషన్ భగీరథ జిల్లా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్



వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చెలిమల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ మల్లేష్,ఉపాధ్యక్షులు,ఉగ్గి బాలరాజు , నాయకులు పి ఉపేందర్, జి నవీన్, మహేష్ పాల్గొన్నారు.

అనుబంధ ఆస్పత్రుల ఏర్పాటుకు స్థలసేకరణపై సమావేశం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర ప్రభుత్వ గొంగిడి సునీత శుక్రవారం రాష్ట్ర సచివాలయం హైదరాబాదులో, జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేసిన నేపథ్యంలో మెడికల్ కాలేజీ, అనుబంధ ఆసుపత్రి ఏర్పాటు స్థల ఎంపికపై సమీక్షించారు. ఈ సమావేశంలో టీఎస్ఎంఎస్ఐడిసి చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, హెల్త్ సెక్రెటరీ రిజ్వీ, ఈఎన్‌సీ గణపతి రెడ్డి, వైటిడిఏ వైస్ చైర్మెన్, సీఈవో జి .కిషన్ రావు, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డిఎంఇ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం



పంటల నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేయాలని భువనగిరి ఏడిఏ భూక్య దేవి సింగ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ఏఈఓ ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుభీమ కొరకు దరఖాస్తుల సేకర ఆన్లైనలో నమోదు ఈ నెల 31 వరకు పూర్తి చేయాలన్నారు.అంతకుముందు సర్వేల్ గ్రామంలో రైతులు సాగుచేసిన పంట పొలాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని జే.ఉమారాణి,ఏఈఓ లు కే.రవితేజ, వి.కీర్తన, కె .అరుణ్ పలువురు రైతులు పాల్గొన్నారు.



దళిత బంధు పేరుతో దగా

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ -ఆలేరురూరల్

సర్కారు దళిత బంధు పేరుతో దగా చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం దళిత బంధు పేరుతో కొందరికి ఇచ్చి వారి మధ్యన చిచ్చు పెడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగుకు ఉచిత కరెంటు ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఎక్కడ ఇస్తుందో చూపించాలన్నారు. లేనిపోని మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రాకుండా చూడడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య ,పాల సెంటర్ మాజీ చైర్మెన్ గాజుల దశరథ ,గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి ,మహిళా అధ్యక్షురాలు దీప, నాయకులు రంగయ్య ,భాస్కర్ ,బిక్షపతి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



అంకిరెడ్డిగూడెం గ్రామాభివృద్ధికి దివీస్ చేయూత అభినందనీయం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలపరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామాభివృద్ధికి దివీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ వారు అందిస్తున్న చేయూత ఎంతో అభినందనీయమని సర్పంచ్ ముద్దం సుమిత్రసత్తయ్యగౌడ్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య అన్నారు. శుక్రవారం అంకిరెడ్డిగూడెం గ్రామంలో దివీస్ పరిశ్రమ సీఎస్ఆర్ నిధులు రూ.21,69,225తో ఏర్పాటుచేసిన మహిళా మండలి భవన నిర్మాణ పనులకు దివీస్ పరిశ్రమ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్‌తో కలిసి వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీకి దివీస్ పరిశ్రమ యాజమాన్యం సీసీ రోడ్లు, కల్వర్టులు, వాటర్‌ప్లాంట్లు, విద్యాభివృద్ధితోపాటు అనేక మౌలిక సదుపాయాలు కల్పించారని తెలిపారు. పెండ్యాల సుధాకర్ మాట్లాడుతూ మహిళా భవనాన్ని గ్రామంలోని అన్ని మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమనగోని బాలరాజు, మల్లారెడ్డి, బత్తుల జంగయ్యగౌడ్, వెంకటేశ్‌గౌడ్, నల్ల శ్రీను, గంగిరెడ్డి మంజుల, దివీస్ ప్రతినిధులు రావిరాల నర్సయ్య, గోపి, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు, మహిళలు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించాలి

నవతెలంగాణ-మోత్కూరు

సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించి మెరుగైన వసతులు కల్పించాలని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్ డిమాండ్ చేశారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని బీసీ, ఎస్సీ బాలుర హాస్టళ్లను శుక్రవారం యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థులతో కలిసిఅల్పాహారం చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ బాలుర హాస్టల్లో కిటికీలు, ఫ్యాన్లు లేక విద్యార్థులు దోమల బాధతో ఇబ్బంది వడుతున్నారని తెలిపారు. ద్యార్థులకు మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోనాయకులు పాలోజు శేఖరాచారి, పల్లపు లేవి, రాంచరణ్, కిరణ్, అభి, మధు తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

భారీ వర్షాల నేపథ్యంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వరుసగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అవసరం అయితే తప్పా బయటకు రాకూడదని కోరారు.ప్రజలు సాధ్యమైనంత వరకు ఇండ్లలోనే ఉండాలన్నారు.శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.డ్రయినేజీ కాలువలు, వంకల వద్దకు ప్రజలు వెళ్ళకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎక్కడైనా ఇనుపస్తంబాలు,ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న కరెంట్ స్తంభాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకకూడదని అన్నారు.మేత కోసం వెళ్ళే గొర్రెల మేకల పెంపక దారులు అడవిలో ఉంటే కరెంట్ స్తంభాలను దూరముగా ఉండాలని ఉరుములు మెరుపులు వచ్చినప్పుడు తాటి చెట్ల కింద అడవిలో పెద్ద పెద్ద చెట్ల కింద గొర్రెలను ఉంచరాదని వీలైనంత వరకు ఖాళీ మైదానంలోనే గొర్రెలను మేపాలన్నారు.అక్కడక్కడ ఈదుర గాలులకు కరెంట్ వైర్లు తెగి నేలపై పడుతాయని అందుకే కాపల దారులు చాలా వరకు జాగ్రత్తగా ఉండాలన్నారు.అధికారులు వీలైనంత వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.ముఖ్యంగా ఆయా గ్రామాల్లో ఉండే బీఆర్ఎస్ నాయకులు,యువకులు, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

తుంగతుర్తి గడ్డ కిశోరన్న అడ్డా

- హ్యాట్రిక్ విజయం కిశోరన్నదే
- ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్

నవతెలంగాణ-తుంగతుర్తి



ఉస్మానియా ఉద్యమ కెరటం,తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమని తుంగతుర్తి ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు.సమైక్య పాలనలో దశాబ్దాల తరబడి వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గం,నేడు సీఎం కేసీఆర్ ఆలోచన విధానం,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ కృషితో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు.రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత విద్య,వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి రూ.వేలకోట్లు నియోజకవర్గానికి వచ్చేలా కృషి చేస్తున్నారన్నారు.ఈ క్రమంలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో హెల్త్‌సెంటర్లు,పల్లె దవాఖానలు ఏర్పాటు చేశారన్నారు.2018లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తుంగతుర్తి ఏరియాస్పత్రికి రూ.45 కోట్లతో, 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేయించిన ఘనత కిశోరన్నదేనన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పూర్వం తుంగతుర్తి నియోజకవర్గం హత్యా రాజకీయాలతో రక్తపుటేరులు పారేవని,బీడు భూములతో పంటలు పండించలేని దీనస్థితిలో నియోజకవర్గ ప్రజలు వలసలకు వెళ్లేవారన్నారు.నేడు తుంగతుర్తి నియోజకవర్గం ఫ్యాక్షన్ రాజకీయాలకు దూరంగా ప్రశాంతవాతావరణంలో కాళేశ్వరం జలాలతో, పచ్చని పైర్లు పంటపొలాలతో విరాజిల్లు తుందన్నారు.9 ఏండ్ల కాలంలో రూ.5000 కోట్లకు పైగా నిధులు కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసిన ఘనత డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌దేనన్నారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి కమ్యూనిటీహాల్స్, దేవాలయాల అభివృద్ధికి,పార్టీలకతీతంగా ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు అందించిన ఘనత ఎమ్మెల్యేకు ఉందన్నారు.క్రీడారంగంలో ప్రతిభ గల ఎంతోమంది బీద విద్యార్థులకు ఆర్థిక చేయూతనందించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలకు పంపిన మనసున్న మహారాజు కిశోర్‌కుమార్ అన్నారు.రాష్ట్రం అభివృద్ధి పథంలో కొనసాగాలన్న సంక్షేమ పథకాలు అందరికీ న్యాయబద్ధంగా అందాలన్న కేసీఆర్ పాలన తప్పనిసరి అన్నారు.నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రతి కార్యకర్తా కుటుంబానికి అండగా నిలుస్తున్న కిశోర్‌కుమార్‌ను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రతి కార్యకర్తా ఒక సైనికుడిలా పని చేయాలని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి జరగాలన్నా,నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నా తుంగతుర్తి ఎమ్మెల్యేగా మూడోసారి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.

ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

జరగబోయే సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలను ఎన్నికల అధికారులు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ అన్నారు.శుక్రవారం పట్టణంలోని ఏఆర్ఏఆర్ ఫంక్షన్‌హాల్‌లో బూత్ స్థాయి అధికారులకు, సూపర్వైజర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల కమిషన్ రూపొందించిన నిబంధనలకు లోబడి అధికారులు పనిచేయాలని సూచించారు.ఎన్నికల విధుల్లో అవకతవకలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలన్నారు. ఈవీఎం,వీవీప్యాట్‌ల పనితీరుపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరి, జవహర్, నాగేశ్వరరావు,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిరుధాన్యాల ఉత్పతులపై అవగాహన

నవతెలంగాణ-గరిడేపల్లి

కృషి విజ్ఞానకేంద్రంలోని యువతులకు చిరు ధాన్యాలు వాటి విలువాధారిత ఉత్పతులపై అవగాహన,శిక్షణా కార్యక్రమం నిర్వహించామని కేవీకే ఇన్‌చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.లవకుమార్ తెలిపారు. మండలపరిధిలోని గడ్డిపల్లి కృషి విజ్ఞానకేంద్రంలో ఏర్పాటు చేసిన ఒక్కరోజు శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని చిరుధాన్యాలు, వాటి ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు.అనంతరం గృహవిజ్ఞాన శాస్త్రవేత్త ఎన్.సుగంధి మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించినట్టు తెలిపారు.దీనిపై గ్రామాలలోని మహిళలకు ఎక్కువగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.చిరుదాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీ చేసుకొని మార్కెటింగ్ చేపట్టడం ద్వారా యువతులు స్వయం ఉపాధిఅవకాశాలు పొందవచ్చని తెలిపారు.చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు మొదలైన వాటితో బిస్కెట్స్, కేక్, దిల్‌పసందు, రాగి లడ్డు, మురుకులు మొదలైన వాటి తయారీ విధానాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సీహెచ్.నరేశ్, ఎ.కిరణ్, డాక్టర్ టి.మాధురి, డి.ఆదర్శ్, ఎ.నరేష్ పాల్గొన్నారు.





మన ఊరు-మనబడితో విద్యార్థులకు అందుతున్న డీజిటల్ విద్య

నవతెలంగాణ-అర్వపల్లి

మన ఊరు-మనబడి కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాణ్యమైన డిజిటల్ విద్యా విధానం అందించడానికి ఈ పథకం ప్రవేశపెట్టిందని ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీనర్సింహాయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. మండలంలోని రామన్నగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు -మన బడికి సంబంధించిన పనులను ప్రారంభించి మాట్లాడారు.విద్యార్థులకు మౌలికవసతుల కల్పనే ముఖ్యఉద్దేశమన్నారు.తద్వారా విద్యా విధానం అభివృద్ధి చెందుతున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమావత్ పీరమ్మ, కోఆప్షన్ సభ్యులు హమీద్, ఏఈ అశోక్, ఎంపీఓ సందీప్‌కుమార్, ఎంఈఓ బాలునాయక్. గ్రామపంచాయతీ కార్యదర్శి ఉపేందర్, స్కూల్ హెడ్‌మాస్టర్ ధర్మయ్య,చైర్మెన్ సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఓర్సు వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పొట్టేపాక సైదులు,అనిరెడ్డిలక్ష్మీకాంతారెడ్డి, రమావత్ బీముడు, సాంస్కృతిక కళాకారుడు మేడిపెళ్లివేణు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరిలో కుండపోతగా వర్షం కురుస్తున్నందున స్థానిక పట్టణ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ కోరారు.రెండు, మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ప్రజలు అందరూ ఇండ్లలోని నీటితొట్లు, పాత టైర్లు,కూలర్లు మొదలైన వాటిలో నీరు నిల్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వర్షానికి విద్యుత్ స్థంబాలను ముట్టుకోకుండా దూరంగా ఉండాలని కోరారు.అదేవిధంగా ప్రజలంతా ఇండ్లలోనే ఉండాలని, అవసరముంటేనే బయటకు వెళ్లాలే తప్ప వర్షానికి తడిస్తే చాలా ప్రమాదకరమన్నారు.ఇండ్ల పరిసరాలలో ఉన్న నీటిగుంతల పట్ల చిన్న పిల్లలతో అప్రమత్తంగా ఉండాలని కోరారు.కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లు, పాతగోడలు ఏమైనా ఉంటే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 919963736687కు ఫోన్ చేయాలని, లేదా మున్సిపల్ కార్యాలయంలో తెలియజేయాలని తెలిపారు.



ఎన్నికల నిర్వహణపై అవగాహనా కార్యక్రమం

నాగారం : నాగారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం బీఎల్ఓలకు ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణను ఏ విధంగా నిర్వర్తించాలో బీఎల్ఓలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ నిర్వహణ డిప్యూటీ తహసీల్దార్ జి.శ్రీకాంత్, రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్ షాహినిభేగం, బీఎల్ఓలు పాల్గొన్నారు.

బాలఉగ్ర నర్సింహాస్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని యర్రవరం గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ బాల ఉగ్ర నర్సింహాస్వామి స్వామి దేవాలయానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు.50 వేలకు పైగా స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.దేవాలయ కమిటీ వారు అన్నదానం నిర్వహించారు.దర్శనానికి ఐదు గంటల పైగా సమయం పడుతుంది.మహిళలు, వృద్ధులు, పిల్లలు అనేక ఇబ్బందులు పడ్డారు.అనేకమంది భక్తులు రాత్రిపూట గుట్టపైనే నిద్రిస్తున్నారు.వర్షాలు కురవడంతో ఒకింత ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో శుక్రవారం, శనివారం, ఆదివారం మాత్రమే భక్తులు ఉండేవారని, ప్రస్తుతం ప్రతివారం భక్తుల తాకిడి దేవాలయానికి రోజురోజుకు పెరుగుతుందని గ్రామస్తులు తెలుపు తున్నారు. అంతేకాకుండా ఆటోవాలాలు, భక్తులు వద్ద ఇస్తాను రీతిలో చార్జీలు వసూలు చేసేవారని,ప్రస్తుతం టీఎస్ఆర్టీసీ కోదాడ బస్‌స్టేషన్ నుండి 30 నిమిషాలకు ఒక బస్సును హైదరాబాదు నుండి బస్సులను ఏర్పాటు చేయడంతో ఆ ఇబ్బంది తీరిందని భక్తులు పేర్కొంటున్నారు.దీంతో ఆలయానికి భారీగా విరాళాలు సమకూర్తున్నాయని కమిటీ సభ్యులు తెలుపుతున్నారు.అంతేకాకుండా భక్తులు వాక్కు చెప్పించుకోవడానికి పండు స్వామి ఇంటి వద్దకు పెద్దఎత్తున తరలివెళ్తున్నారు. దేవాలయానికి రావడానికి సింగిల్ రోడ్డు ఉండడంతో ట్రాఫిక్ జామ్ సమస్యలతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.మేళ్లచెర్వుకు వెళ్లే ప్రధాన రహదారి ఎర్రవరం వెళ్లే దాకా దేవాలయానికి వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ పెరిగింది. దేవాలయం దినదినాభివృద్ధి చెందడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమస్యలపై రౌండ్ టేబుల్ మీటింగ్

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలకేంద్రంలోని జీపీ కార్మికుల సమస్యలపై రౌండ్ టేబుల్ మీటింగ్ ఎమ్మెస్ భవనంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి మాట్లాడుతూ 51 జీవోను రద్దు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని తొలగించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు.ఉద్యోగం భద్రత కల్పించాలని, ఏదైనా ప్రమాదంలో కార్మికుడు చనిపోతే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు.కుటుంబంలో బిల్‌కలెక్టర్లు, సహాయ కార్యదర్శిగా నియమించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్‌లో ఉద్యమాల్ని ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కె.యాకుబ్, సీపీఐ మండల కార్యదర్శి పోకలవెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు జనిగల శ్రీనివాస్, కీసరి నాగయ్య, బీఎస్పీ నాయకులు ఆర్.వెంకటేశ్వర్లు,ప్రవీణ్‌కుమార్, రామస్వామి, ఎంపీటీసీలు సందీప్,పరమేశం, చాంద్, దోసపాటి భిక్షం, సీఐటీయూ నాయకులు యాకూబ్, కార్యదర్శి రమేష్, కొండ సైదులు, జి.సత్యం, ఎస్.నర్సిరెడ్డి, ఆర్.వెంకన్న, జానయ్య,డి.అంజన్న, ముత్తయ్య, ములకలపల్లి వెంకటేశ్వర్లు, నాగమణి, దామమ్మ పాల్గొన్నారు.



దేశానికి పచ్చతోరణంగా తెలంగాణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

హరితహారంతో దేశానికి పచ్చతోరణంగా తెలంగాణ మారిందని మండలపరిధిలోని లింగాల గ్రామసర్పంచ్ మామిడి వెంకన్న అన్నారు.హరితహారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామంలో ఆయన మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో విధిగా 6 మొక్కలు నాటాలన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆకుపచ్చని తెలంగాణగా మార్చిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్,దాచేపల్లి సుధాకర్, ఆశా కార్యకర్త రణపంగ సుజాత, వార్డుసభ్యులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికి మొక్కల పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కలను మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. మొక్కలను పెంచడం బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బానోతు వెంకన్న, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, ముత్యాలమ్మ దేవాలయ చైర్మెన్ నడికుడి వెంకటేశ్వర్లు, నాయకులు జాల ఉపేందర్, నడికుడి హేమంత్, యశ్వంత్, స్థానికులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ రవికి పితృవియోగం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మాచర్ల రవి తండ్రి మాచర్ల వేంకులు అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారం నిమిత్తం ఆర్థిక సాయం అందజేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాదిని సోమయ్య, నాయకులు రాజు, శివయ్య, గ్యార సైదులు, యాతాకుల రాజు, లింగారెడ్డి, కోమటిరెడ్డి విజయ్, చేతరాజు భరత్, ఆలగడప వెంకన్న, మాచర్ల ఎల్లయ్య పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ ఆధ్వర్యంలో ఈనెల 23న ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరంను ఐశ్వర్య సాయి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ శిబిరంలో గుండె, మెదడు, నరాలు, వెన్నుముక, ఎముకలు గ్యాస్ట్రో, గైనకాలజీ, చర్మ సమస్యలు, కంటి చూపు పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బీఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ-నాంపల్లి

త్వరలో రానున్న శాసన సభ ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా చేయడంలో బీఎల్ ఓ(బూత్ లెవల్ ఆఫీసర్స్) ల పాత్ర కీలకం అని మునుగోడు నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లు ఎం.వెంకటేశ్వర్లు, పి.యాదయ్య, జి.ప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం నాంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన బీఎల్‌ఓల శిక్షణా కార్యక్రమంలో తహసీల్దార్ అంబటి ఆంజనేయులు ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్లు బీఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సురేందర్ రెడ్డి, ఆర్ఐ దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు పట్టణ కేంద్రంలో నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన గంజి నరసమ్మ కడుపులో గడ్డల తో బాధపడుతుండగా ఈ విషయాన్ని మునుగోడు పట్టణ నాయకులు తెలియజేయగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించడంతో శుక్రవారం పాల్వాయి జితేందర్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్ , మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి అన్వర్ బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పందుల సంపత్ , సిల్క్ సంఘం చైర్మన్ సింగం గిరి , మాజీ వార్డ్ మెంబర్ చిలువేరు సుదర్శన్ , సింగం వెంకన్న , పోలే రాజు , పాలకూరి యాదయ్య , పోలగోని ప్రకాష్ ,జిట్టగోని సైదులు , ఈద పవన్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

- కస్తూరి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ గుడిపాటి కోటయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ వాయువుల, సమానత్వపు సాధికారిక ఫలాలను ముందు తరాలకు అందించడానికి యువత కృషి చేయాలని కస్తూరి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ గుడిపాటి కోటయ్య తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడలోని మేరెడ్డి రామచంద్రరెడ్డి గ్రంథాలయంలో జాతీయ, తెలంగాణకు చెందిన మహనీయుల 16 చిత్ర పటాలను గ్రంధాలయ ఇన్‌చార్జి సుధాకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కోటయ్య మాట్లాడుతూ యువత పోటీ పరీక్షలలో విజయం సాధించటంతో పాటు తనతో ఉన్నా సమాజాభివృద్ధికి కూడా తొడ్పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, పోలేబోయిన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలను అరికట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడలోని పెస్టిసైడ్స్ దుకాణాల్లో కల్తీ విత్తనాలు అమ్ముతున్నారని, కల్తీ విత్తనాలను అరికట్టి రైతులను ఆదుకోవాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారి డివిజన్ ఏడిఏకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో పెస్టిసైడ్స్ దుకాణాల్లో కల్పి విత్తనాలు, బయో మందులుతోపాటు రోజురోజుకి కొత్త కంపెనీల పేరుతో వివిధ విత్తనాలు తీసుకొచ్చి రైతులను అయోమయానికి గురి చేస్తున్నాంన్నారు. కల్తీ విత్తనాలు విక్రయించే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శివ, రాము, పవన్, వెంకీ, దత్తు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు

- 70 మందితో 4 రెస్క్యూ టీంల ఏర్పాటు
- 11 లోతట్టు ప్రాంతాలు.. 18 శిథిలావస్థ భవనాల గుర్తింపు
- పునరావాసాలకు 8 కేంద్రాల ఏర్పాటు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వరుడు జోరు పెంచాడు. గత నాలుగు రోజులుగా జిల్లాలో వర్షం కురుస్తూనే ఉంది. వర్షం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి, నష్టం జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. నల్లగొండ పట్టణంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు సంబంధించి శుక్రవారం కూడా మున్సిపల్ సమావేశం మందిరంలో అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి 24 గంటలు పనిచేసే, అందుబాటులో ఉండే 70 మందితో కూడిన 4 రెస్క్యూ టీమ్‌లతో పాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. టోల్ ఫ్రీ నెంబర్ 14420, 08682- 220100కు ప్రజలు నేరుగా సంప్రదించవచ్చు. ఎక్కడ ఎలాంటి ఆపద వచ్చినా టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని రిస్క్యూటీమ్‌లు అందుబాటులో ఉంటాయని కమిషనర్ పేర్కొన్నారు.

లోతట్టు ప్రాంతాల గుర్తింపు...

నల్లగొండ పట్టణంలో 11 లోతట్టు ప్రాంతాలను గుర్తించారు. పానగల్ ఫ్లైఓవర్ జంక్షన్, మహాలక్ష్మి అపార్ట్మెంట్, జంగాల కాలనీ, ఎన్టీఆర్ నగర్, శ్రీనగర్ కాలనీ, పెద్ద బండ, బృందావన కాలనీ, ద్వారకా నగర్, మీరాబాగ్ కాలనీ, పద్మా నగర్, లెప్రసీక్ కాలనీలను గుర్తించారు. ఇక్కడ అత్యవసరంగా కాషన్ బోర్డులను ఏర్పాటు చేసి ముందస్తు చర్యలను చేపట్టనున్నారు.

శిథిలావస్థ భవనాలు...

18 శిథిలావస్థ భవనాలను మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో గుర్తించారు. ఇప్పటివరకు 7 భవనాలను తొలగించగా అందులో మిగిలిన 11 భవనాల యజమానులకు నోటీసులను అందించడంతోపాటు భవన వివరాలను ఇంజనీరింగ్ శాఖకు పంపించారు. అయితే ఇంజనీరింగ్ శాఖ నుండి సమాచారం రాగానే మిగతా భవనాలను మున్సిపల్ అధికారులు తొలగించనున్నారు.

పునరావాస కేంద్రాలు...

వర్షం వల్ల ఆపద కాలంలో ప్రజలను రక్షించేందుకు పట్టణంలో 8 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎస్బీఆర్ ఫంక్షన్ హాల్, అమృత్ గార్డెన్స్, ఎమ్మెన్నార్ ఫంక్షన్ హాల్, స్టార్ ఫంక్షన్ హాల్, అంబేద్కర్ ఆడిటోరియం, అంబేద్కర్ భవన్, ఎస్ఆర్ గార్డెన్స్, లెప్రసీ కాలనీ చర్చి వద్ద పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి ఒక్కొక్క పునరావాస కేంద్రానికి ఒక సూపర్వైజర్ ను నియమించారు.

24 గంటల సేవలు...

డాక్టర్ కేవీ.రమణ చారి (మున్సిపల్ కమిషనర్)

వర్షం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు చర్యలో భాగంగా 4 రెస్క్యూటీమ్‌లను ఏర్పాటు చేశాం. ఈ టీంలు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. ఎవరికి ఏ ఆపద వచ్చిన 14420 టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేయవచ్చు. సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఎవరికి మినహాయింపు లేదని ఆదేశాలు జారీ చేశాం.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

నవతెలంగాణ-దేవరకొండ



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని దేవరకొండ పట్టణంలో నిర్వహించిన భిక్షాటనలో ఆయన పాల్గొన్నారు. కార్మికుల వినూత్న నిరసనతో ప్రభుత్వం స్పందించి వేతనాలు ,న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు తమ పిల్లలు కుటుంబంతో సహా సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరు వెంకట రాములు, మండల కార్యదర్శి అలమూరు మల్లయ్య, జిల్లా వీరయ్య, బొడ్డుపల్లి అయోధ్య, వలబోతు నరసింహ ,పండ్ల అంజమ్మ ,ఎర్ర వెంకటమ్మ, దేవరాజ్, రామావత్ బొజ్జ, నారిమల్ల అంజమ్మ, ఇద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేతెపల్లి : తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ కేతపల్లిలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులు చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ. కోటయ్య, జీ.ఆశీర్వాదం, ఎం.సైదులు, వీ.లింగయ్య, భద్రయ్య, మహేష్, సైదులు, వెంకటాచారి, కృష్ణయ్య, వెంకన్న, జానయ్య, దుర్గయ్య, దేవయ్య, సైదులు, బాలశౌరి ,జ్యోతి, నాగమణి, దిలీప్, రమణ, కళ్యాణ్, జానయ్య తానేష్ ప్రభాకర్ లింగయ్య చలమంద వెంకన్న వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : చండూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శుక్రవారం సంతలో బిక్షాటన చేస్తూ 16వ రోజు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోగుదల వెంకటేశం, తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకరయ్య, ధోతి సుజాత, బొమ్మరైన పుష్పలత, చారి ధనమ్మ, నరసింహ, సైదులు, శంకరయ్య, యాదగిరి, భిక్షం అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

డిండి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జీపీ కార్మికుల సమ్మెలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి ఎస్.కనకాచారి, బుశిపాక లింగమయ్య, ఇద్దయ్య, ఆ సంఘం మండల అధ్యక్షుడు రామావత్ జోహార్ లాల్, పరమేష్, పర్వతాలు, దావీదు, లలిత, వెంకటమ్మ, లక్ష్మయ్య, రామస్వామి, ఎండి కాజా, కరుణాకర్, సునీత సిహెచ్ తిరుపతయ్య, కిరణ్ చొక్లా బిక్షమయ్యలు పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలో జీపీ కార్మికుల చేస్తున్న సమ్మెకు మహజన సోషలిస్టు పార్టీ శుక్రవారం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడెపు నాగార్జున మాదిగ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మంగారెడ్డి, కార్యదర్శి ఊర ప్రభాకర్, నాయకులు పాల్తి రాజారావు, రమావత్ శ్రీను,రమావత్ కృష్ణ, సైదులు, ఏసు, బిక్షం, యాదయ్య, రాములు, సైదమ్మ, అలివేలు, సత్యం, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జీపీ.కార్మికుల నిరవధిక సమ్మెకు బీఎస్పీ మద్దతు

నార్కట్‌పల్లి : గ్రామ పంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ ఉద్యోగులుగా చేయాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి ఆదిమళ్ళ గోవర్ధన్, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గత 15 రోజుల నుండి నిరసన తెలుపుతున్న గ్రామ పంచాయతీ కార్మికులకు శుక్రవారం వారు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెర్కుపల్లి శాంతి కుమార్, మండల కోశాధికారి పాలె మహేష్, నియోజకవర్గ అధ్యక్షులు మునుగొటి సత్తయ్య, జోగు జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌ను మోడ్రన్ పట్టణంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీని మోడ్రన్ పట్టణంగా తీర్చిదిద్దుతానని, అభివృద్ధి చేసే నాయకునికి పట్టం కడితే మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 15, 16వ వార్డులలో పర్యటించి ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వార్డులలో సీసీ రోడ్డు లేని చోట త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. అనంతరం రజకుల కులస్తులకు కమ్యూనిటీ హాల్, మోడ్రన్ దోబీ ఘాట్ నిర్మించడానికి స్థలాన్ని పరిశీలించారు. సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి భోజన వసతి గురించి తెలుసుకున్నారు. పట్టణానికి చెందిన ధనమ్మ భర్త ఆనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గొర్ల వీరయ్య, ప్రగడపు నవీన్‌రావు తదితరులు ఉన్నారు.

చెక్కులు అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట పట్టణంలోని 8వవార్డు కి చెందిన కైరకొండ ప్రశాంత్‌కు రూ. 35 వేలు, పంబాల నర్సింహ రూ.60 వేలు, సత్యనారాయణ రూ.60 వేలు విలువగల సీఎంసహాయనిధి చెక్కులను శుక్రవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీదర్ గౌడ్, మిట్ట వెంకటయ్య, పేరబోయిన సత్యనారాయణ, అంకం నర్సింహ, ఎండి.యాకుబ్, రాజు, రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో ఆస్తి మార్పిడి చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని అనంతారం గ్రామంలో ఆన్‌లైన్‌లో ఆస్తి మార్పిడి చేసినా కావడంలేదని మార్పిడి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఆ గ్రామ ఉపసర్పంచ్ విట్టల్ వెంకటేష్ జిల్లా పంచాయతీ అధికారి సునందకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆరునెలల నుంచి ఆన్‌లైన్‌లో ఆస్తిమార్పులు చేసినప్పటికీ మోటేషన్ కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మకులు సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరారు.

వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-గుండాల

మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల పట్ల రెవెన్యూ అధికారులు,వీఆర్ఎలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ జ్యోతి ఆదేశించారు.శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతూ చెరువుల నీటి సామర్థ్యం,వాగుల ప్రవాహాన్ని అధికారులు అప్రమత్తంగా వుండి ఎప్పటికప్పుడు ఎస్ఐ,ఇరిగేషన్ అధికారులు,కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌కు సమాచారాన్ని అందించాలన్నారు.రైతులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్,స్తంభాల వద్దకు వెళ్లకూడదని సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ డి శ్రీనివాస్,వీఆర్ఏలు సంజీవ,భాష,మహబూబ్ అలీ,భాస్కర్,భిక్షం,మధు, సత్తయ్య,బాలరాజు,అనిల్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

8న చలో హైదరాబాద్

నవతెలంగాణ- భువనగిరి

ఆగస్టు 8న హైదరాబాదులో ఇంద్ర పార్క్ వద్ద జరగబోయే యాదవ గర్జన సభకు యాదాద్రి నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలనియాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్ కోరారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాముల యాదవ్ గారు, డోలుదెబ్బ బెల్లి చంద్రశేఖర్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు వంశీ మోహన్ యాదవ్, ఏర్పుల యాధమల్లయ్య ,ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేషయాదవ్ అవిశెట్టి రమేష్ ,కోశాధికారి దండమైన వీరేశం ,ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్ ,సర్పంచ్ శ్రీశైలం యాదవ్ ,కౌన్సిలర్ వడిచర్ల కృష్ణ పాల్గొన్నారు.

ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

అఖిల భారత కాంగ్రెస్ పార్టి జాతీయ అధ్యక్షులు శ్రీ మల్లిఖార్జున కర్గే జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణకేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తాలో డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేశారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,ఎంపీపీ నూతి రమేష, చిక్కుల వెంకటేష్, మజర్, అవైస్ చిస్తి, జంగయ్య, పాశం శివ నంద్, ఆదినారాయణ, పిట్టల బాలరాజ్, క్యారామ్ కొండ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

లింగస్వామికి ఘన నివాళులు

నవతెలంగాణ-రామన్నపేట

మండలం నీర్నాముల గ్రామంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కిందపడి మృతి చెందిన సుర్వి లింగస్వామి గౌడ్ భౌతికకాయాన్ని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, గీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్ గౌడ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఎమ్మెల్యే 15వేలు, గీత కార్పొరేషన్ నుండి రూ.25వేల ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో వైస్ ఎంపీపీ నాగేటి ఉపేందర్, గ్రామ సర్పంచ్ ముత్యాల సుజాత, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, సర్పంచులు పిట్ట కృష్ణారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ గొరిగే నరసింహ, మాజీ ఎంపీపీ నీల దయాకర్, బందెల రాములు, బద్దుల రమేష్, పున్న వెంకటేశం, సల్ల సత్య ప్రకాష్, పోతరాజు సాయి, ఎండి ఇనాయత్ బెగ్, రామిణి రమేష్, జాడ సంతోష్, బొడ్డు అల్లయ్య, బొల్లం సతీష్,తదితరులు ఉన్నారు.

పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామ సమీపంలో పెద్దవాగు పై బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయాలని ఎంపీపీ గంధ మల్ల అశోక్ కోరారు. శుక్రవారం పెద్దవాగుపై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు విజేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి చాడ రాజు, వార్డు సభ్యులు అమృతం బాలరాజు, రాజశేఖర్ నాయకులు మహేష్ ,ఇమ్రాన్ ఖాన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికునికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుంచి పడి గాయాల పాలైన మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన కర్నాటి యాదయ్య ను శుక్రవారం కల్లు గీత కార్మిక కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ పరామర్శించి వారి కుటుంబానికి కార్పొరేషన్ నిధులు.15 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి- గౌడ సంఘం రాష్ట్ర నాయకులు వీరమల్ల వెంకటేష్ గౌడ్,రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్,పుట్టపాక గ్రామ సర్పంచ్ సామల భాస్కర్,గౌడ సంఘం నాయకులు దొంతగోని అమరేందర్,కర్నాటి కిరణ్, దొంతగోని శంకరయ్య,గ్రామస్తులు గజం హనుమంతు,గజం



శ్రవణ్,పిట్ట పెంటయ్య, పంకర్ల వికాస్, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లా టీపీసీసీ అధికార ప్రతినిధిగా మేడి రవిచంద్ర

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామానికి చెందిన యువజన నాయకుడు మేడి రవిచంద్ర ఇటీవల టీపీసీసీ అధికార ప్రతినిధిగా నియామకం కాగా ఆయనను నిర్మల్ జిల్లాకు ఇన్‌చార్జిగా నియమిస్తూ టీపీసిసి వైస్ ప్రెసిడెంట్, మీడియా కమ్యూనికేషన్ ఇన్‌చారిజ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం నియామకం చేశారు. ఈ సందర్భంగా రవిచంద్ర స్థానిక మీడియాతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ మండల నాయకులు రవిచంద్ర కు శుభాకాంక్షలు తెలిపారు.



గుంతలమయంగా అంతర్గతరోడ్డు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో అంతర్గత రోడ్డు గుంతలమయంగా మారింది. రైల్వే గేట్ అండర్ పాస్ వద్ద ,పోచమ్మ గుడి దేవాలయం నుండి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వరకు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండడంతో, పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయం, ముందు నుండి సిద్దిపేట, కొలనుపాక, బచ్చన్నపేట వైపు వెళ్లే వాహనాల రద్దీ పెరగడంతో రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మరింది. ఐదురోజుల నుండి వరుసగా వర్షాలు కురుస్తుండడంతో ఆ గుంతలు కాస్త లోతుగా మారాయి. దీంతో వాహనదారులకు, పాదచర్లకు తీవ్ర ఇబ్బందిగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని కోరుతున్నారు.

జిల్లా ఉపాధ్యక్షురాలిగా పుష్పలత

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన గజం పుష్పలత జిల్లా పద్మశాలి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైనట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు తెలిపారు.గజం పుష్పలత పుట్టపాక గ్రామంలోని శ్రీ భావనారుషి మిశ్రమ చేనేత సహకార సంఘంలో మేనేజర్‌గా 6ఏండ్లు పనిచేశారు.



ఆర్డీఓను కలిసిన ఎంపీటీసీ, ఉపసర్పంచ్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి కి నూతనంగా విచ్చేసిన రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఆర్డీఓ అమరేందర్‌ను బిఎన్ తిమ్మాపూర్ ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులు,ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి మర్యాద పూర్వకంగా శుక్రవారం కలిసి సన్మానం చేసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ బస్వాపూర్ రిజర్వాయర్లో ముంపునకు గురవుతుందని సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ కలెక్టర్ తో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వళ్ళందస్ పరమేష్ కుమార్ నకిరేకంటి సుధాకర్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సంఘం పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ నాని గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 25న నల్గొండ టీఎన్‌జీ భవన్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉద్యోగుల సమావేశం నిర్వహించనున్నట్టు తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు జగన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నూతన పే రివిజన్ కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 317 జీవో అమలు వల్ల నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని, కారుణ్య నియామకాలు, పదోన్నతులు, బదిలీలు, ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ఎండి.ఖదీర్ , రవిని ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు భగత్, టీఎన్జీవో సంఘం కోశాధికారి శ్రీకాంత్, నాయకుడు గురునాథ్, సైపుద్దీన్, అసిఫ్, నవీన్, రాధాకృష్ణ, జైపాల్ రెడ్డిపాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వాడయి గూడెం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... వడాయి గూడెం గ్రామానికి చెందిన వోల్లాల స్వామి యాదవ్ కోళ్ల ఫారం వద్ద మేత మేపడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ ద్ఘాతానికి గురై మృతిచెందింది. గేదె విలువ సుమారు లక్ష రూపాయల ఉంటుందని, తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన సుర్వి లింగస్వామి ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి కింద పడి మృతి చెందడంతో ఆయన భౌతిక కాయంపై శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మెన్ వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన ఈరపాక ఈదయ్య మృతి చెందడంతో ఈదయ్య భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ ఎస్ మండల నాయకులు బత్తుల కృష్ణ గౌడ్, గోదాసు పృద్విరాజ్, జేల్లా వెంకటేష్, ఎంపీటీసీ రెహన్, అక్రమ్, పెద్దబోయిన వెంకటేష్, ప్రవీణ్, గొలుసుల ప్రసాద్, మోటే రమేష్, రాజు, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, వైద్యం సాయి, నోముల ప్రవీణ్, జానీ, నరేష్, రేఖ మహేష్, శ్రీకాంత్, పల్లపు రవి తదితరులు ఉన్నారు.

ఓపీఎస్ సంకల్పరథ యాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఈ నెల 16 నుండి టీఎస్‌సీపీఎస్‌ఈయూ తలపెట్టిన సంకల్ప రథ యాత్రలో ఓపీఎస్ ఉద్యోగులు పాల్గొనాలని జిల్లా అధ్యక్షులు సిద్ధగోని వెంకరమణ కోరారు. శుక్రవారం అయన కలెక్టరేట్ లో సంబంధిత పోస్టర్లను పంపిణీ చేశారు.అభీ నహీతో కభీ నహీ అని తలపెట్టిన పాత పెన్షన్ సంకల్ప సాధన రథ యాత్ర ఈనెల 28 వ తేదీన మధ్యాహ్నాం 2.00 గంటలకు యాదాద్రి కలెక్టరేట్ కు చేరుకుంటుందని, జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులు,పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహధ్యక్షులు ప్రదీప్, రామ్ మోహన్, నర్సింహ, జిల్లా కోశాధికారి.. రవీందర్, శ్రీధర్, రాఘవేందర్, నరేష్, సందీప్, దినేష్, శివ, మల్లేష్, అన్ని శాఖల ఉధ్యోగులు పాల్గొన్నారు.

వాగుపై నుండి వెళ్లొద్దు

నవతెలంగాణ-ఆలేరురూరల్

మూడు రోజులు నుంచి కురుస్తున్న భారీ వర్షాల వల్ల మండలంలోని కొలనుపాక రోడ్డుపై పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. తహసీల్దార్ రామకృష్ణ ,మండల సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకట శ్రీను రోడ్డును బ్లాక్ చేసి ప్రయాణికులు వాహనాలు నడపొద్దని సూచించారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహల్దార్ ఇద్రిస్ అలీ ,ఏఎస్ఐ మోహన్, కానిస్టేబుల్ నవీన్, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ కరపత్రాలు విడుదల

నవతెలంగాణ-ఆలేరురూరల్

హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ యువతకు ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలియజేసే విధంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో యూత్ డిక్లరేషన్ కరపత్రాలను మండల యూత్ అధ్యక్షులు కాలకుంట్ల లోకేష్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ శివ ,యూత్ కాంగ్రెస్ గుండ్లగూడెం అధ్యక్షులు చెక్కిళ్ల ప్రశాంత్ ,మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి రాహుల్ ,యువకులు సాయి, రాజేష్ ,కార్తీక్ ,విజయ్ ,అరుణ్ ,సన్నీ ,ఉదయ్, పవన్ పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్లను యథావిధిగా కొనసాగించాలి

ఆలేరుటౌన్ :విద్యాసంవత్సరం మధ్యలో గెస్ట్ లెక్చరర్లను తొలగించడం అన్యాయమని, వారిని యథావిధిగా జీవోనెంబర్ 1145 ప్రకారం కొనసాగించాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బోనగిరి గణేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 408 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న 1,654 మంది గెస్ట్ లెక్చరర్లను తొలగించి వారి స్థానంలో కొత్త వారిని నియమించేందుకు ఇచ్చిన నోటిఫికేషన్‌ను ఇంటర్ విద్యాశాఖ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నేర చరిత్ర కలిగిన వారికి కౌన్సెలింగ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నేర చరిత్ర కలిగిన 15 మందికి నార్కట్‌పల్లి సీఐ టీ.మహేష్ చిట్యాల సర్కిల్ ఆఫీస్‌లో శుక్రవారం ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనవద్దని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎక్కడ జరిగిన నేరాలలో అయినా సంబంధాలు ఉన్నా, పైరవీలు చేస్తున్నా, పంచాయితీలు చేసినా, ప్రజలకు భయభ్రాంతులకు గురిచేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి, చిట్యాల ఎస్సైలు సైదా బాబు, రవికుమార్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి సీఐగా రాఘవేందర్‌రెడ్డి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి నూతన సిఐగా రాఘవేందర్‌రెడ్డి శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. ఆయన హైదరాబాద్ ఐజి ఆఫీస్ నుంచి సిఐ ప్రమోషన్ పై కొండమల్లేపల్లికి సీఐగా వచ్చారు. ఇక్కడ పని చేసిన సీఐ శ్రీనివాసులు డిఎస్పి ప్రమోషన్‌పై హైదరాబాద్ డిజిపి ఆఫీస్ కు వెళ్లారు. ఈ సందర్భంగా సిఐ రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు.

సీఐకి శుభాకాంక్షలు

కొండమల్లేపల్లి మండల నూతన సిఐగా బాధ్యతలు చేపట్టినటువంటి రాఘవేందర్‌రెడ్డికి శుక్రవారం కొండమల్లేపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సిఐ రాఘవేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్ దసురు నాయక్, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి, ఆత్మ బిటిఎం చైర్మన్ అర్బన్ బోయిన శ్రీనివాస్ యాదవ్, తదితరులు ఉన్నారు.

ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ కోర్సులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-పెద్దవూర

ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ కోర్సుల కోసం ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసువాలని ఏకే ఫౌండేషన్ చైర్మెన్ కట్టేబోయిన అనిల్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో చాలా మంది విద్యార్థులు డిగ్రీ, పీజీ, బీటెక పూర్తి చేసి సాఫ్ట్ వేర్ కోర్సులు నేర్చుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాఫ్ట్వేర్ కోర్సులు నేర్చుకోవాలన్న కనీసం రూ.15వేల నుంచి 20వేల వరకు ఖర్చు అవుతుందని, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నాగార్జునసాగర్ నియోజకవర్గం లోని నిరుపేద నిరుద్యోగ యువతీ యువకులకు, విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ శిక్షణ తీసుకోవాడానికి కనీస ఏదైన డిగ్రీ పూర్తి చేసిఉండాలని తెలిపారు. ప్రస్తుతం డిగ్రీ చదువు తున్న విద్యార్థులు కూడా అర్హులని తెలిపారు. నమోదు చేసుకునుటకు పూర్తి పేరు, క్వాలిపికేషన్, మొబైల్ నంబర్, ఊరు పేరు, మొదలన వివరాలను akfoundeshnnsagar@gmail.com మేయిల్‌కు ద్వారా ఈ నెల 25 వరకు నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఆపన్న హస్తం కోసం గిరిజన విద్యార్థి ఎదురుచూపు

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం కుంకుండు చెట్టు తండాకు చెందిన రమావత్ లాలు ప్రసాద్ గిరిజన నిరుపేద కుటుంబంలో పుట్టాడు. చదువులన్నీ ప్రభుత్వ పాఠశాలలోనే పూర్తి చేశాడు. తండ్రి బాలు ఆటో నడుపుతూ, తల్లి శాంతి కూలీపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కనీసం రెండు లక్షలు ఐయితే గానీ ఐఐటీ చదువులు పూర్తి కావు. కానీ తన కుటుంబానికి ఉన్న ఆర్థిక పరిస్థితుల కారణంగా పైచదువులకు వెళ్లలేక పోతున్నాడు. ఎవరైనా దాతలు తన చదువుకు ఆపన్న హస్తం అందిస్తారని ఎదురుచూపులు చూస్తున్నారు. రమావత్ రమావత్ లాలు ప్రసాద్ ఇతను 10 వతరగతి మిర్యాలగూడలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి10 జీపీఏ సాధించారు. గురుకుల పాఠశాలలో ఇంటర్ పూర్తి చేసి 936 మార్కులు సాదించాడు. 2023 జెఈఈ మెయిన్‌లో 97.5పర్సెంటేజీ వచ్చింది. జేఈఈ అడ్వాన్స్‌లో 97 వ ర్యాంకు సాదించారు. క్వాలిపై కావడంతో మధ్యప్రదేశ్‌లోని రూర్కేలలో డేటా సైన్స్ అండ్ అర్టీఫిసియల్ ఇంటలీజెన్స్ ఐఐటీలో సీటు వచ్చింది. కానీ అతని చదువుకుపేదరికం అడ్డుగా ఉంది. అతనికి సెంటు భూమి కూడా లేదు. తల్లి, తండ్రి కష్టపడి చదివించారు. పై చదువులకు డబ్బులు లేక ఇంటివద్దనే ఉంటున్నాడు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి లాలు ప్రసాద్ ఉన్నత చదువుల కోసం అడ్మిషన్, హాస్టల్ ఫీజుకు సహాయ సహకారం అందించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

దేశంలో రోజురోజుకీ మహిళలపై పెరుగుతున్న దాడులను అరికట్టాలని బంజారా ఆశ్రమ చిన్నారులు శుక్రవారం ఆర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ధీరావత్ హన్యనాయక్, రమాబాయి చిన్నారులు పాల్గొన్నారు.

ఎస్బీఐ ఏటీఎంలో చోరికి యత్నం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంక్ ఏటీఎంలో శుక్రవారం తెల్లవారుజామున చోరీ విఫల యత్నం జరిగింది. చిట్యాల ఎస్సై ఇరుగు రవి తెలిపిన వివరాల ప్రకారం ఎస్బిఐ బ్యాంకు పక్కన వినియోగదారుల సౌకర్యం ఏటీఎం ఉంది.ఆ ఏటీఎంలో చోరీ చేసేందుకు దొంగలు తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో దొంగలు ఏటీఎంలోకి ప్రవేశించి నగదు చోరీ చేసేందుకు ప్రయత్నించారు. గ్యాస్ వెల్డింగ్ చేసే పరికరంతో ఏటీఎం మెషిన్‌ను ధ్వంసం చేశారు. ఆ సమయంలో ఏటీఎం సైరన్ మోగడంతో దొంగలు చోరీని మానుకొని పారిపోయారు. ప్రధాన కార్యాలయం నుండి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ధూపటి సత్తయ్యకు సమాచారం చేరగా స్థానికంగా ఉండే ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసరావు వచ్చి ఏటీఎంను పరిశీలించారు. ఎలాంటి నగదు చోరీ కాలేదని నిర్ధారించారు. స్థానిక ఎస్బిఐ మేనేజర్ డీ. సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైతెలిపారు.

దళిత సంక్షేమంతోనే దేశాభివృద్ధి

- మ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



దళిత సంక్షేమంతోనే దేశాభివృద్ధి అని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరడుగొమ్ము మండలానికి చెందిన ఆరుగురికి ఎస్సీ కార్పొరేషన్ నుండి మంజూరైన రూ.3లక్షల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అంబేద్కర్ ఆశయాలకు రూపం కేసీఆర్ అన్నారు. 75 ఏండ్ల స్వాతంత్ర్యంలో దళితులకు ఒరిగింది శూన్యం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఏమైతే కోరుకున్నారో అవన్నీ ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేస్తున్నారని అన్నారు. దళిత బంధు పథకంతో దళితులు ఆర్థికాభివృద్ధి సాధించి సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మి భాయి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లోకసాని తిరపతయ్య, పీఏసీఎస్ చైర్మెన్ ముక్కమల్లబాలయ్య, ముత్యాలమ్మరాములు, పల్స వెంకటయ్య, వాడిత్య బాలు, కుంభం నరేష్, ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని తిప్పర్తి రోడ్ కు చెందిన తాటికొండ లక్ష్మీనారాయణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కేటీఆర్‌ని కలిసిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి,బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును హైదరాబాదులోని ప్రగతిభవన్ లో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్యగౌడ్‌తో కలిసి శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని సంతోష్‌నగర్ కాలనీకి చెందిన జంగిలి యాదయ్య ఇంట్లో అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ ఉన్నదని సమాచారంతో పోలీసు సిబ్బంది తనిఖీ చేయగా పది క్వింటాళ్ల బియ్యం దొరికాయి. గత కొంతకాలంగా యాదయ్య రేషన్ కార్డుల దారుల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు తెలిపారు. బియ్యాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఇరుగు రవి తెలిపారు.

జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశం

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలం జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశాన్ని కమిటీ చైర్ పర్సన్, ఎంపీపీ ఏడుదోడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి అధ్యక్షతన నాంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న వైద్యంపై వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలు వాటి పరిష్కారం ఎలా అనేదానిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి ఇక్బాల్, సుంకిశాల సర్పంచ్ బాషిపాక.రాములు, నర్సింహుల గూడెం సర్పంచ్ బలుగురి విష్ణు, సపవత్ సర్దార్ , జెల్లల సైదులు, సిడిపివో లావణ్య కుమారి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్‌ని కలిసిన రవి

నవతెలంగాణ-మునుగోడు

తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల పై చిలుకు జనాభా కలిగిన ముదిరాజ్ లకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు కేటాయించే విధంగా సీఎం కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్లాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ను శుక్రవారం హైదరాబాద్లో మునుగోడు నియోజకవర్గం బిఆర్ఎస్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, ముదిరాజ్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా నారబోయిన రవి ముదిరాజ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చెర్వు నియోజకవర్గం నాయకులు నీలం మధు ముదిరాజ్, పట్నం మాణిక్యం ముదిరాజ్ , సత్యనారాయణ ముదిరాజ్ , ఇమ్మడి గోపి ముదిరాజ్, పులిమామిడి రాజు ముదిరాజ్ , ప్రొఫెసర్ దినేష్ ముదిరాజ్ , సందీప్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్, ముదిరాజ్ యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లుడు జగన్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

ఈవీఎం ప్రచార వాహనం ప్రారంభం

నవతెలంగాణ-చండూర్

ఈవీఎం ప్రచార వాహనాన్ని శుక్రవారం స్థానిక తహసిల్దార్ అర్చన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో దృష్టికి పెట్టుకొని స్వీప్ ఆక్టివిటీవ్‌లో భాగంగా ప్రజలకు ఈవీఎంల మీద పూర్తిగా అవగాహన కల్పించేందుకు ఎలక్షన్ కమిషన్ వారు ప్రతి గ్రామానికి ఈవీఎంలను పంపించి ఓటర్లు పూర్తిగా అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయనున్నారు. ఒక ఎలక్షన్ ఈవీఎం బాక్స్ చండూరులో రాజుల కాలంలో అందుబాటులో ఉంటుందని తాసిల్దార్ అర్చన తెలిపారు. ఈవీఎం లపై ఓటర్లు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ మాస్టర్ ట్రైనర్ వెంకటేశ్వర్లు, డిటి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకు చెందిన తాటి లక్ష్మీనారాయణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అదేవిధంగా మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మర్రి వెంకన్న అనారోగ్యంతో మృతి చెందారు. ఇరువురి మృతదేహాలను మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పట్టణంలోని ఏడవ వార్డుకు చెందిన గజ్జి రవి, అనారోగ్యంతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మణిపూర్‌లో అల్లర్లను కట్టడి చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను కేంద్ర ప్రభుత్వం కట్టడి చేయాలని నల్లగొండ పట్టణ క్రిస్టియన్ యూత్ సభ్యులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పెద్ద గడియారం చౌరస్తాలో మణిపూర్లో జరుగుతున్న అరాచకాలకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగిన అమానవీయ ఘటనలపై ప్రతి ఒక్కరు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత రొయ్య కిరణ్, దుబ్బసి ప్రేమ్ కుమార్, టీ. ప్రవీణ్, దుబ్బాప్రదీప్, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు తీగల జాన్ శాస్త్రి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేఖల భద్రాద్రి, పసల శౌరయ్య, జిల్లా యాదయ్య, కందుల విజయ్ కుమార్, రాజు, కందుల సందీప్, కిరణ్ కుమార్, ఉదయ్ కుమార్, ఫ్రాన్సిస్ స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తి పరిరక్షణకు కార్యాచరణ రూపొందిస్తున్నాం

కల్లుగీతకు చేయూతనిస్తాం

గీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్ గౌడ్

నవతెలంగాణ -రామన్నపేట

లక్షలాది మందికి ప్రత్యక్షంగా ఉపాధినిస్తున్న కల్లుగీత వృత్తి పరిరక్షణకు, ఆధునీకరణకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని గీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని నిర్నేముల గ్రామంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి క్రిందపడి మరణించిన సుల్లి లింగస్వామి గౌడ్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా చనిపోయిన గీత కార్మికుడి కుటుంబానికి ఇచ్చే రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను వీలైనంత త్వరలో అందజేస్తామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కల్లుగీత వృత్తికి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం జోడించకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. కల్లుగీత వృతిలో ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు సేఫ్టీ మోకులు గీత కార్మికులకు అందజేసే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం యోచిస్తున్నదని తెలిపారు. గీత కార్మికులకు అన్ని విధాలుగా చేయూతనిచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.12కోట్లతో నీరా కేఫ్ నెలకొల్పారని, మద్యం దుకాణాల కేటాయింపుల్లో 15 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని తెలిపారు. కులవృత్తులను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తూ ఉందని పేర్కొన్నారు. ప్రమాదానికి గురై మృతి చెందిన గీత కార్మికులను ఆదుకునేందుకు గీతన్న బీమా ద్వారా ప్రభుత్వం ఐదు లక్షలఆర్థిక సహాయం అందివ్వడానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తున్నదని వివరించారు. ఆయన వెంట ఎంపీపీ జ్యోతి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, నిర్నెముల గ్రామ సర్పంచ్ ముత్యాల సుజాత, గౌడ సొసైటీ అధ్యక్షులు సూర్వి మురళి గౌడ్, కేజీ కేఎస్ నాయకులు రాయగిరి కిష్టయ్య, మాద్దేల రాజయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లం సతీష్, అఖిల భారత గౌడ సంఘం యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి ప్రవీణ్ కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.